



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





## చంద్రన్న రాఖీ శుభాకాంక్షలు

అమరావతి (చైతన్య రథం): తెలుగింటి ఆడపడుచులు, ప్రియమైన అక్కాచెల్లెళ్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా.. 'నీ కోసం నేనున్నా'నని భరోసా కల్పించే శుభ సందర్భమే రాఖీ పర్వదినం. అందుకే రాఖీ పౌర్ణమి మనందరికి ప్రత్యేకం. మీ అందరికి ఒక అన్నగా మీకు రక్షణ కల్పిస్తూ.. మీ జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత నాదని రాఖీ సందర్భంగా మరోసారి ప్రకటిస్తున్నా. ఆడబిడ్డల బాగుకోసం అహర్నిశలూ పని చేస్తానని హామీ ఇస్తూ అందరికి మరొక్కమారు రాఖీ శుభాకాంక్షలు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఆనందంగా గిరి'జనం!



- కూటమి పాలనలో అడవి బిడ్డల సంక్షేమం భేష్
- పాడేరులో నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం
- హాజరవుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో నూతనాధ్యాయం ఆరంభమైంది. ఏజెన్సీ జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుక్షణం కృషి చేస్తోంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు పాడేరులో జరుగనున్న కార్యక్రమానికి హాజరవుతున్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ- కృత్రిమ మేధస్సు, ఆదివాసీల భవిష్యత్తు అనే థీమ్‌తో ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ గిరిజన దినోత్సవ నిర్వహణకు పిలుపునిచ్చింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జిల్లా పాడేరులో అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. పాడేరు మండలం వంజంగి గ్రామంలో నిర్వహించే కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. తొలుత మోదకొండమ్మ ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం స్థానిక గిరిజన సంప్రదాయ వేడుకలకు హాజరవుతారు.

2

## బాధిత కుటుంబాలకు రూ.10 లక్షలు

గ్యాస్ సిలిండర్ ప్రమాద మృతులకు సీఎం ఎక్స్‌గ్రేషియా

2

## నేడు భారీ వర్షాలు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శనివారం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దక్షిణ కోస్తాంధ్ర నుండి ఉత్తర శ్రీలంక వరకు తమిళనాడు తీరం మీదుగా ద్రోణి కొనసాగుతున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడేందుకు అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

శనివారం ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అలాగే ఆదివారం ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన ప్రఖర్ జైన్ సూచించారు.

## మంత్రి లోకేష్ చొరవ..

# గిరిజన విద్యకు మహర్దశ

ఏఎస్ఆర్ జిల్లాలో పాఠశాలల అభివృద్ధికి రూ.45.02 కోట్లు

మారుమూల గిరిజన స్కూళ్ల అభివృద్ధికి నిధులు • సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర విద్యారంగంలో దశాబ్దాలుగా వేళ్లూనుకున్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. విద్యాశాఖను సవాల్‌గా స్వీకరించిన మంత్రి లోకేష్ గత ఏడాదికాలంగా విప్లవాత్మక సంస్కరణలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులు అనునిత్యం పడుతున్న ఇబ్బందులను వివిధ ప్రసార సాధనాల ద్వారా తెలుసుకున్న లోకేష్...వారి సమస్యల శాశ్వత పరిష్కారానికి నడుంకట్టారు. గిరిజన ప్రాంతాలలో నూరుశాతం శాశ్వత భవనాలను ఏర్పాటు చేయాలని



సంకల్పించారు. మంత్రి లోకేష్ చొరవతో మారుమూల ప్రాంతమైన అల్లూరు సీతారామరాజు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం రూ. 45.02 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం తాజాగా జి.ఓ నెం.264ని విడుదల చేసింది. ఇందులో ఇప్పటివరకు భవనాలు లేని, పూర్తిగా నూతన భవనాలు అవసరమైన 286 పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణానికి, 85 పాఠశాలల్లో మేజర్, మైనర్ మరమ్మతుల కోసం మొత్తంగా రూ. 45.02 కోట్లు కేటాయించారు. ఈ పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా మంత్రి లోకేష్ ఆదేశాలు జారీచేశారు. గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలపై ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది.

## కాంబోడియా చెరనుంచి క్షేమంగా ఇంటికి

- మంత్రి లోకేష్ చొరవతో స్వగ్రామానికి చందు
- కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

- వివరాలు 4 లో..



## వైసీపీకి ఓటమి భయం

- అందుకే డైవర్షన్ పాలిటిక్స్
- మంత్రి సవిత ధ్వజం

- వివరాలు 3 లో..

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట



- మంత్రి నారాయణ స్పష్టీకరణ
- నెల్లూరు స్మార్ట్ సిటీలో ఏర్పాటు చేస్తున్న కంటైనర్ దుకాణాల పరిశీలన
- మెప్మా మహిళలకు షాపుల కేటాయింపు
- ఒక్కో మహిళకు మంత్రి నారాయణ సొంత నిధుల నుండి రూ. లక్ష ఆర్థిక సాయం

3

## నేతన్నలకిచ్చిన హామీలన్నీ ఏడాదిలోనే అమలు

- వైసీపీ పాలన నేత కార్మికులకు చీకటి కాలం
- సీఎం చంద్రబాబు హయాంలో చేనేతకు పునరుజ్జీవం
- యువగళం పాదయాత్రలో కష్టాలు స్వయంగా చూసిన యువనేత లోకేష్
- అధికారంలోకి రాగానే పరిష్కారానికి చర్యలు
- రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య

3




చైతన్యరథం

# ఆనందంగా గిరి'జనం!

- కూటమి పాలనలో అడవి బిడ్డల సంక్షేమం భేష్
- పాడేరులో నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం
- హాజరవుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో నూతనాధ్యాయం ఆరంభమైంది. ఏజెన్సీ జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుక్షణం కృషి చేస్తోంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు పాడేరులో జరుగనున్న కార్యక్రమానికి హాజరవుతున్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ-కృత్రిమ మేధస్సు, ఆదివాసీల భవిష్యత్తు అనే థీమ్‌తో ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ గిరిజన దినోత్సవ నిర్వహణకు పిలుపునిచ్చింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జిల్లా పాడేరులో అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. పాడేరు మండలం వంజంగి గ్రామంలో నిర్వహించే కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. తొలుత మోదకొండమ్మ ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం స్థానిక గిరిజన సంప్రదాయ వేడుకలకు హాజరవుతారు. ఆదివాసీల ఇళ్లకు వెళ్లి వారి కష్టసుఖాలను ముఖ్యమంత్రి స్వయంగా తెలుసుకోనున్నారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతో సీఎం మాట్లాడనున్నారు. తర్వాత లగిసపల్లె వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం అక్కడినుంచే శంకుస్థాపన చేయనున్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో ప్రాజెక్టులకు సంబంధించిన అంశంపై సీఎం సమక్షంలో ఎంఓయూలను కుదుర్చుకోనున్నారు. అనంతరం కొద్దిసేపు పార్టీ శ్రేణులతోనూ ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు.



### గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ప్రాజెక్టులు

మారుమూల గిరిజన ప్రాంతాలు, ఆవాసాలను ఏజెన్సీలోని ప్రధాన కేంద్రాలు, ఇతర మైదాన ప్రాంతాలతో అనుసంధానించేలా ప్రభుత్వం రహదారుల నిర్మాణ ప్రాజెక్టుల్లో వేగం పెంచింది. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు నిర్మాణంతోపాటు ఆదివాసీల ప్రాంతాలు, నివాసాలకు కనెక్టివిటీ కోసం రూ.2404 కోట్లు ఖర్చు చేయనుంది. వచ్చే ఐదేళ్లలో 2075కు పైగా గిరిజన గ్రామాలకు, నివాసాలను రోడ్లు, వంతెనలతో అనుసంధానించాలని నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రోడ్ల కారిడార్లను రూ.41 కోట్లతో చేపట్టనుంది. ఐటీడీఏ చింతూరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 50నుంచి 100 పడకల ఆస్పత్రికిగా మార్చడంతోపాటు సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్ పురం, శ్రీశైలం ఐటీడీఏ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణాలకు రూ.50 కోట్ల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. త్వరలోనే నిర్మాణాలు పూర్తై ఆస్పత్రులు అందుబాటులోకి రానున్నాయి. పాడేరులో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే జల్ జీవన్ మిషన్ కింద గిరిజన ప్రాంతాల్లోని 13,816 ఆవాసాలకు మంచినీటి సరఫరా కోసం రూ.2,373 కోట్లతో ప్రభుత్వం పనులు చేపట్టింది. 2026నాటికి ఈ పనులు పూర్తి చేసి ఆదివాసీలు అందరికీ తాగునీరు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. డీఎస్సీ సహా వివిధ పోటీ పరీక్షలకు గిరిజన యువతీ యువకులు సన్నద్ధం చేసేందుకు విశాఖ, విజయవాడ, తిరుపతి తదితర ప్రాంతాల్లో స్టడీ సర్కిళ్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అలాగే గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చేందుకు రూ.150 కోట్లను కూడా ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. 520కి పైగా రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చటం కోసం రూ.150 కోట్లను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. 520కి పైగా పాఠశాల భవనాల నిర్మాణం కోసం రూ.64 కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తోంది. పార్వతీపురం మన్యంలో పూర్ణపాడు-కొమరాడ మధ్య నాగావళి నదిపై రూ.10 కోట్లతో హై లెవల్ వంతెనను కూడా చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మరోవైపు ప్రపంచ బ్రాండ్‌గా మారిన అరకు కాఫీని మరింత విస్తరించేందుకు వీలుగా మన్యంలో ప్లాంటేషన్‌ను పెంచేందుకూ ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. కాఫీ పల్పింగ్, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయటంతోపాటు ప్లాంటేషన్ విస్తరణకు రూ.202 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేయనుంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా పర్యాటక ప్రాజెక్టులను చేపట్టనున్నారు.

### ఆదివాసీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత

గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అధికారంలోకి వచ్చిన అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.7557 కోట్ల రూపాయల్ని షెడ్యూల్ ట్రైబ్ కాంపోనెంట్ కింద కూటమి ప్రభుత్వం ఖర్చు చేసింది. అధికారంలోకి వస్తూనే రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఏజెన్సీ ప్రాంతాల్లోవున్న 4.82 లక్షలమంది గిరిజన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తోంది. అలాగే త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ద్వారా ఇంటిపై సౌరఫలకలను ఏర్పాటు చేసేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 3,77,051 మంది గిరిజనులకు ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రభుత్వం రూ.1,595 కోట్లు ఖర్చు చేస్తోంది. అలాగే తల్లికి వందనం పథకం ద్వారా 4,86,803 మంది గిరిజన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.642 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనకు 'మిషన్-2047' ను ప్రారంభించిన ప్రభుత్వం.. ఇప్పటికే 1,487 మంది రోగులను గుర్తించి నెలకు రూ.10,000 చొప్పున పింఛన్ అందిస్తోంది. మరోవైపు ప్రకృతి వ్యవసాయం ద్వారా గిరిజన రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో గంజాయి సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు ప్రోత్సహించేలా కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

---

### బాధిత కుటుంబాలకు
## రూ.10 లక్షలు

**గ్యాస్ సిలిండర్ ప్రమాద మృతులకు సీఎం ఎక్స్‌గ్రేషియా**

అమరావతి (చైతన్య రథం): విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ వద్ద వెల్డింగ్ షాపులో గ్యాస్ సిలిండర్ పేలి మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురికి రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## అందరికీ వరలక్ష్మీ కటాక్షం

**- మంత్రి లోకేష్ ఆకాంక్ష**

అమరావతి (చైతన్యరథం): వరలక్ష్మీ వ్రతం మహిళలకు ఎంతో ప్రత్యేకమైనదని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. వరలక్ష్మీ దేవి అనుగ్రహం అందరికీ అష్ట ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు కలుగచేయాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ప్రసరించాలని కోరుకుంటున్నాన్నారు. ప్రజలందరికీ శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు తెలియజేశారు.

### బాబు గెలుపే సంకల్పంగా..
# 108 దేవాలయాలలో సంకీర్తనా గానం

**మొక్కు చెల్లించుకున్న గాయని వరలక్ష్మి - అభిమానిని కలిసి మురిసిపోయిన చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): ఏపీకి చంద్రబాబు సీఎం అయితే 108 దేవాలయాల్లో సంకీర్తనా గానం చేస్తానని మొక్కుకున్న గాయని వరలక్ష్మీ శుక్రవారం ముఖ్యమంత్రిని కలిశారు. రాష్ట్రం విడిపోయాక ఏపీ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం అవ్వాలనేదే తన బలమైన నమ్మకమని తెలిపారు. అందుకే చంద్రబాబు సీఎం కావాలని కోరుకుంటూ 108 దేవాలయాల్లో సంగీత కచేరీలు చేస్తానని మొక్కుకున్నట్టు సీఎంకు వివరించారు. మంగళగిరిలో పుట్టిన తాను ముంబైలో స్థిరపడ్డానని.. కానీ జన్మభూమిపై మమకారాన్ని వదులుకోలేదని వరలక్ష్మీ చెప్పారు. సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొక్కు చెల్లించుకునేందుకు అన్నవరం దేవస్థానంలో తొలి కచేరీ నిర్వహించానని.. ఏపీతోపాటు మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో తాను సంగీత కచేరీ నిర్వహించానని సీఎంకు చెప్పారు. చివరి కచేరీ దుర్గమ్మ సన్నిధిలో నిర్వహించానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా తాను నిర్వహించిన కచేరీల వివరాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కచేరీలకు సంబంధించి వరలక్ష్మీ రాసుకున్న పుస్తకాన్ని సీఎం పరిశీలించి సంతకం చేశారు. తనపట్ల వరలక్ష్మీ చూపిన అభిమానానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధిని కోరుకున్న వరలక్ష్మీలాంటివాళ్లు తనకు అండగా నిలవడం, రాష్ట్రం కోసం, తన కోసం దేవుళ్లను ప్రార్థించడం వల్లే ప్రజల అభిమానానికి, కార్యకర్తల కష్టానికి దైవ కృప తోడైందని చంద్రబాబు అన్నారు. వరలక్ష్మీలాంటి అభిమానులు తనమీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగిస్తానని చంద్రబాబు చెప్పారు. వరలక్ష్మీతోపాటు ఆమె సోదరుడు శ్రీ భాష్యం రంగనాథ్ సీఎం చంద్రబాబును కలిశారు.



# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట

- మంత్రి నారాయణ స్పష్టీకరణ
- నెల్లూరు స్మార్ట్ సిటీలో ఏర్పాటు చేస్తున్న కంటైనర్ దుకాణాల పరిశీలన
- మెప్మా మహిళలకు షాపుల కేటాయింపు
- ఒక్కో మహిళకు మంత్రి నారాయణ సొంత నిధుల నుండి రూ. లక్ష ఆర్థిక సాయం



నెల్లూరు (చైతన్యరథం): మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఇందులో భాగంగా నెల్లూరు నగరంలో మైపాడు గేట్ స్మార్ట్ సిటీలో మహిళల దుకాణాల కోసం ఏర్పాటు చేస్తున్న కంటైనర్లను మంత్రి నారాయణ శుక్రవారం పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తమ ఆర్థికాభివృద్ధికి షాపులు కేటాయించి, లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసిన మంత్రికి మెప్మా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. నెల్లూరు సిటీలో 1000 మంది మెప్మా మహిళలకు షాపులు కేటాయించాలన్నది తమ లక్ష్యమని.. అందులో భాగంగానే తొలివిడతలో 240 షాపులకు ఆమోదం తెలిపామన్నారు. 120 షాపులు ఈ నెలలోనే ప్రారంభిస్తామని..ఒక్కో షాపు ఏర్పాటుకు నాలుగు లక్షల రూపాయలు ఖర్చు అవుతోందన్నారు. మెప్మా, కార్పొరేషన్‌లనుంచి రెండు లక్షల రూపాయల సబ్సిడీ వస్తుందని, రెండులక్షలు బ్యాంకు ఋణం ఇస్తుందన్నారు. షాపులు తీసుకొన్న మహిళలకు ఒక్కొక్కరికి లక్షరూపాయల చొప్పున తన సొంత నిధుల నుంచి ఇస్తానన్నారు.. బ్యాంకు రుణం లక్ష రూపాయలే ఉంటుందన్నారు. చెన్నై బర్మాబజార్‌లో వ్యాపారాలను పరిశీలించేందుకు మెప్మా మహిళలను పంపించామన్నారు. ఈ ఐదేళ్లలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. వెయ్యి మందికి తన కుటుంబం నుంచి లక్ష రూపాయల చొప్పున ఆర్థికసహాయం అందిస్తానన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను తూచా తప్పక అమలు చేస్తామని..రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నామన్నారు. మంచి చేస్తుంటే వైఎస్సార్సీపీ ఓర్వలేకపోతోందన్నారు. కోడిగుడ్డు మీద ఈకలు పీకే తరహాలో ఆ పార్టీ నేతలు పనికిమాలిన విమర్శలు చేస్తున్నారన్నారు. తాను మాటల మంత్రిని కాదని, చేతల మంత్రిని అని నారాయణ స్పష్టం చేశారు. ఎవరెంతగా అడ్డుపుల్లలు వేసినా అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్‌తో పాటు టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విజేత రెడ్డి, పార్టీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, లెక్కల వెంక రెడ్డి, నారాయణ రెడ్డి, శేషమ్మ, రత్నమ్మ, టీడీపీ నేతలు, తదితరులు పాల్గొన్నారు

# వైసీపీకి ఓటమి భయం

- అందుకే డైవర్షన్ పాలిటిక్స్
- మంత్రి సవిత ధ్వజం



అమరావతి (చైతన్యరథం): పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయం చేయాల్సిన అవసరం తెలుగుదేశం పార్టీకి లేదని బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత స్పష్టం చేశారు. వైసీపీకి పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో ఓడిపోతామని భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. దిక్కుతోచని స్థితిలో ఆ పార్టీ అధినేత జగన్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీశారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపడానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే.. ఓటమి భయంతో వైసీపీ నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతూ పోలీసులను సైతం బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొంటాం. రప్పా.. రప్పా అనే వ్యాఖ్యలు, వైసీపీ నేతల అసభ్యకరమైన మాటలు రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీలు చించడం వైసీపీ నాయకుల అవివేకానికి నిదర్శనమని మంత్రి సవిత విమర్శించారు. పోలీసులను అసభ్యకరంగా మాట్లాడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. వైసీపీ నాయకులు పులివెందుల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు పేర్కొన్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌పై జగన్ దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వివేకానంద రెడ్డి జయంతికి కుటుంబ సభ్యులు రావాలంటే భయపడుతున్న పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వివేకానందరెడ్డిని హత్య చేసి, దానిని టీడీపీ నేతలకు అంటగట్టిన తరహాలో నేడు పులివెందులలో వైసీపీ వారే దాడులకు పాల్పడుతూ ఆ నెపాన్ని టీడీపీపై వేస్తున్నారన్నారు. వివేకా కుమార్తె సునీత కూడా ఇదే మాట చెప్పారన్నారు. సూపర్‌సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తున్నాం. కూటమి ప్రభుత్వంపై ప్రజలందరూ సానుకూలంగా ఉన్నారు. వైసీపీ ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తామే గెలుస్తామని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు.

# టీడీపీ నేతకు బెదిరింపులు

**- వైఎస్ భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డికి నోటీసులు**

కడప(చైతన్యరథం): టీడీపీ నాయకుడు విశ్వనాథరెడ్డిని ఇటీవల ఫోన్‌లో బెదిరించిన కేసులో.. వైఎస్ భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి పులివెందుల పోలీసులు 41ఏ నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్ వెళ్లి ఇద్దరికీ నోటీసులు అందజేశారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో వీరిద్దరూ నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. పులివెందుల మండలం తుమ్మలపల్లికి చెందిన విశ్వనాథ రెడ్డి... ఇటీవల బీటెక్ రవి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ నేపథ్యంలో భాస్కర్ రెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి, అదే గ్రామానికి చెందిన గంగాధర్‌రెడ్డి, తదితరులు విశ్వనాథరెడ్డిని తీవ్ర స్థాయిలో బెదిరించారు. ఇందుకు సంబంధించిన ఫోన్‌కాల్ డేటా ఆధారాలను కూడా పులివెందుల పోలీసులకు విశ్వనాథరెడ్డి అందజేశారు. వీరందరిపైనా పోలీసులు రెండు రోజుల క్రితం కేసు నమోదు చేశారు. అయితే. వివేకా హత్య కేసులో నిందితులుగా ఉన్న భాస్కర్ రెడ్డి, వివేకానందరెడ్డి హైదరాబాద్‌లోనే ఉండాలని బెయిల్ కండిషన్ ఉన్నందువల్ల.. పులివెందుల పోలీసులు అక్కడికి వెళ్లి 41 ఏ నోటీసులు అందజేశారు. రెండు మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

# నేతన్నలకిచ్చిన హామీలన్నీ ఏడాదిలోనే అమలు

- వైసీపీ పాలన నేత కార్మికులకు చీకటి కాలం
- సీఎం చంద్రబాబు హయాంలో చేనేతకు పునరుజ్జీవం
- యువగళం పాదయాత్రలో కష్టాలు స్వయంగా చూసిన యువనేత లోకేష్
- అధికారంలోకి రాగానే పరిష్కారానికి చర్యలు
- రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య



అమరావతి (చైతన్యరథం): ఎన్నికల ప్రచారంలో నేతన్నలకు ఇచ్చిన హామీలను తక్కువ కాలంలోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్ర చేనేత రంగానికి నూతన దిశ చూపేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం పాలైన నేతన్నల జీవితాల్లో ఇప్పుడు వెలుగులు విరజిమ్ముతున్నాయని నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తరువాత అత్యధిక ప్రజలు ఆధారపడిన రంగంగా చేనేత నిలిచింది. గత ప్రభుత్వ హయాంలో చేనేతలకు ప్రోత్సాహం కరవ్వడంతో పాటు ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కూడా లభించలేదు. దీంతో 2019-24 కాలం రాష్ట్ర చేనేత రంగంలో చీకటి కాలంగా మిగిలిపోయింది. 2024 ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు చేనేత కష్టాలు పరిష్కరించేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. యువనేత, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రలో చేనేత కుటుంబాల సమస్యలను ప్రత్యక్షంగా చూశారని, అందుకే వారికి నిత్య ఆదరణగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అబద్దయ్య తెలిపారు.

## చేనేత అభివృద్ధికి తీసుకున్న చర్యలు:

**నూతన టెక్స్‌టైల్స్ పాలసీ:** రూ.10 వేల కోట్ల పెట్టుబడితో ఈ పాలసీ అమలుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం, 1.51 లక్షల మందికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

ఎంఎస్ఎంఈ పార్కుల్లో నేతన్నలకు ప్రత్యేక యూనిట్లు: చేనేత ఉత్పత్తుల ఆధునీకరణకు తోడ్పాటునిచ్చే విధంగా ఉంటుంది.

**హ్యాండ్లూమ్ మ్యూజియం:** రాజధాని అమరావతిలో చేనేత వారసత్వాన్ని ప్రదర్శించేందుకు మ్యూజియం నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు.

11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రారంభించిన పథకాలు చేనేత కుటుంబాల్లో ఆనందం నింపాయి.

**ఉచిత విద్యుత్ పథకం:** చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలులోకి తీసుకువచ్చారు. ఇందుకోసం కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.190 కోట్లు ఖర్చు చేయనుంది.

**జీఎస్టీ మినహాయింపు:** చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీ మినహాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ.15 కోట్లు చెల్లించనుంది.

**త్రిఫ్ట్ నిధుల పునరుద్ధరణ:** గత ప్రభుత్వం నిలిపివేసిన త్రిఫ్ట్ నిధులను మళ్లీ అమలులోకి తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం, 5,386 నేతన్నలకు రూ.5కోట్లను విడుదల చేసింది. అంతేకాదు, చేనేత కుటుంబాలకు ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపజేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీంతోపాటు చేనేత కుటుంబాలకు నేతన్న భరోసా పథకం కింది ఏడాదికి రూ.25000 ఇవ్వనుంది. చేనేత సహకార సంఘాల ఎన్నికలు త్వరలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త అనే లక్ష్యాన్ని సాధించేందుకు నేతన్నలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే ప్రత్యేక కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ చర్యలన్నీ చేనేత రంగాన్ని స్థిరంగా నిలబెట్టడమే కాకుండా,ఆదాయ వనరులను పెంచి, గౌరవప్రదమైన జీవనోపాధిని కల్పించనున్నాయి. చేనేత రంగాన్ని పునరుజ్జీవింపజేస్తూ, నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా కూటమి ప్రభుత్వం అంకితభావంతో ముందుకు సాగుతోంది. ఇది మాత్రమే కాకుండా చేనేతలకు 50 ఏళ్లకే ఎన్టీఆర్ భరోసా పింఛన్‌కింద నేలకు రూ.4000 అందజేస్తున్నారని అబద్దయ్య తెలిపారు.

చైతన్యరథం

# కాంబోడియా చెరనుంచి క్షేమంగా ఇంటికి

## మంత్రి లోకేష్ చొరవతో స్వగ్రామానికి చందు - కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

మంగళగిరి (చైతన్యరథం): ఉద్యోగం కోసం కాంబోడియా వెళ్లి కష్టాల్లో చిక్కుకున్న గుంటూరు జిల్లా మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పెనుమాక గ్రామానికి చెందిన వేమవరపు చందుకి... రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో విముక్తి లభించింది. పెనుమాకకు చెందిన వేమవరపు చందు ఇంటర్ వరకూ చదివి కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో విజయవాడలో క్యాటరింగ్ నిర్వహించుకుంటూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండేవాడు. ఈ నేపథ్యంలో గత కొన్ని నెలల క్రితం విింజనంపాడులో జరిగిన తన సోదరి వివాహ కార్యక్రమంలో పర్చూరుకు చెందిన మోజెస్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. ఉద్యోగం ఇప్పిస్తానంటూ అతడు చెప్పిన మాటలు నమ్మిన చందు ఈ ఏడాది జూన్ 24వ తేదీన కాంబోడియా వెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత మోసపోయినట్లు తెలుసుకున్నాడు. సైబర్ నేరాలు చేయాలంటూ మోజెస్, అతని ముఠా సభ్యులు చందుపై వేధింపులు ప్రారంభించారు. దీనికి చందు అంగీకరించకపోవడంతో చీకటి గదిలో బంధించి తిండి కూడా సరిగా పెట్టకుండా చిత్రహింసలకు గురి చేశారు. దీనికి తోడు అక్కడి వాతావరణ పరిస్థితులకు చందుకు గొంతు నుంచి గుండె వరకూ ఇన్ఫెక్షన్ సోకింది. ఎలాగైనా సైబర్ ముఠా చెర నుంచి బయటపడాలనే ఆలోచనలో ఉన్న చందు హలో డాట్ నారా లోకేష్ సైట్‌కు ఈమెయిల్ ద్వారా సమాచారం అందించాడు. స్పందించిన మంత్రి లోకేష్.. చందును క్షేమంగా స్వస్థలానికి చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి లోకేష్ ఆదేశాలతో కాంబోడియా ఎంబసీ అధికారులతో మాట్లాడిన అధికారులు.. చందు ను ఈనెల ఒకటవ తేదీన క్షేమంగా స్వస్థలానికి చేరేలా చర్యలు తీసుకున్నారు. కాగా తనను సైబర్ నేరగాళ్ల చెర నుంచి ప్రాణాలతో కాపాడిన మంత్రి లోకేష్ కు చందు, అతడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..



# మాట నిలబెట్టుకున్న మంత్రి సుభాష్

- ఇల్లులేని కుటుంబానికి గూడు కల్పనకు శ్రీకారం
- భూమి పూజ చేసి గృహ నిర్మాణాన్ని ప్రారంభించిన మంత్రి

కాజులూరు (చైతన్యరథం): నిరుపేద మహిళకు సొంత ఇంటి వసతి కల్పిస్తానని ఇచ్చిన హామీని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నిలబెట్టుకున్నారు. డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామం తోటకాలనీకి చెందిన నిరుపేద మహిళ సుందరపల్లి జ్యోతి తన ఇద్దరు కుమార్తెలు సత్య, అనూషలతో ఉండేందుకు ఇల్లు లేక చిన్న ప్లాస్టిక్ డేరా కట్టుకుని జీవనం సాగిస్తున్నారు. జ్యోతి భర్త శేషారావు ఇటీవల కాలంలో బలవన్మరణం పొందారు. ఇంటి పెద్దదిక్కు, ఉపాధి కోల్పోయిన ఆ కుటుంబం దీన స్థితిలో ఉంది. ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరి పాలనలో తొలి



అడుగు కార్యక్రమం పేరిట ఇంటింటి ప్రచారం చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి వాసంశెట్టి సుభాష్‌కి ఆ నిరుపేద కుటుంబం తారసపడింది. ఆమె కష్టాలు విన్న మంత్రి చలించిపోయారు. మరో ఆలోచన లేకుండా ఆ పేద మహిళలకు గూడు నిర్మించి ఇవ్వాలని సంకల్పించారు.

త్వరలోనే ఇల్లు నిర్మించి ఇస్తానని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. అంతే కాకేండా ఇద్దరు కుమార్తెలకు ఉపాధి అవకాశం కల్పిస్తానని కూడా హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే క్రమంలో శుక్రవారం మంత్రి సుభాష్ గొల్లపాలెం వెళ్లి కూటమి నాయకులు, గ్రామ ప్రజల సమక్షంలో ఆ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేసి, నూతన గృహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకూ ఆ కుటుంబాన్ని వేరే అద్దె గృహంలో ఉంచి, నెలవారి అద్దె తానే చెల్లిస్తానన్నారు. మాట ఇవ్వడం.. వెంటనే గృహ నిర్మాణానికి వేగవంతంగా భూమి పూజ చేయడంతో ఆ కుటుంబంలో చెప్పలేనంత ఆనందం నెలకొంది. కన్నీటి భాష్పాలతో మంత్రి సుభాష్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నాయకులు, గ్రామ ప్రజలు సైతం మంత్రి సుభాష్ సేవా గుణానికి అభినందనలు తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరణ

నిమ్మాడ (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతలు స్వీకరించిన మంత్రి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు అందాయి. నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతున్నాయి. త్వరలో వీటిని మంజూరు చేస్తామని వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరితగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు అలసత్వం లేకుండా పనిచేయాలన్నారు.

# సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలకు పెద్దపీట

- విద్యార్థుల చదువు, ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత
- పేద విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం
- మంత్రి డా.డోలా శ్రీ.బాల వీరాంజనేయస్వామి
- తిరుపతిలో ఎస్సీ బాలికల వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ



తిరుపతి (చైతన్యరథం): విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి చెప్పారు. శుక్రవారం నాడు తిరుపతిలోని చెన్నారెడ్డి కాలనీలో ఎస్సీ బాలికల సంక్షేమ వసతి గృహంలో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వంటగది, మరుగుదొడ్లు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ.....సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రూ.143 కోట్లతో హాస్టళ్లలో మరమ్మతులు చేశాం. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలి. పేద విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమనిమంత్రి డోలా శ్రీ.బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## విదేశాల్లో చదివిన వైద్య విద్యార్థుల..

# ఇంటర్న్‌షిప్‌పై స్పష్టత ఇవ్వండి

- హైకోర్టులో ఏపీఎంసీ రివ్యూ పిటిషన్
- ఈ విషయంలో రెండు తీర్పులిచ్చిన హైకోర్టు
- మరోపక్క వైద్యవిద్యా ప్రమాణాలతో రాజీ పడలేమని స్పష్టం చేసిన ఎన్ఎంసీ
- ఈ నేపథ్యంలో అదనపు సమయం, స్పష్టత కోరుతూ ఏపీఎంసీ రివ్యూ పిటిషన్




అమరావతి (చైతన్యరథం): వైద్య విద్య ప్రమాణాలతో రాజీ పడలేమని జాతీయ వైద్య సంఘం (నేషనల్ మెడికల్ కౌన్సిల్-ఎన్ఎంసీ) స్పష్టత ఇచ్చిన నేపథ్యంలో విదేశాల్లో వైద్యవిద్య అభ్యసించిన విద్యార్థుల ఇంటర్న్‌షిప్, పర్మినెంట్ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో మరింత స్పష్టత కోరుతూ ఏపీ హైకోర్టులో రాష్ట్ర వైద్య సంఘం (ఏపీ మెడికల్ కౌన్సిల్-ఏపీఎంసీ) రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది.

విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన వారు (ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్- ఎఫ్ఎంజీ) రాష్ట్రంలో ఇంటర్న్‌షిప్ చేయాల్సిన వ్యవధిపై రాష్ట్ర హైకోర్టు రెండు తీర్పులిచ్చిన నేపథ్యంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలంటూ ఈ నెల 7వ తేదీన హైకోర్టులో ఏపీఎంసీ రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది.

పర్మనెంట్ రిజిస్ట్రేషన్ కోరుతూ ఎఫ్ఎంజీ (కట్టా వంశీ) హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ ఏడాది జులై 9న న్యాయస్థానం తీర్పునిచ్చింది. కిర్గిస్థాన్ యూనివర్శిటీలో వైద్య విద్యనభ్యసించిన కట్టా వంశీ పిటిషన్‌పై తీర్పునిస్తూ... ఆ విద్యార్థి చదువుకు సంబంధించి భారత రాయబార కార్యాలయం ఒక నెలరోజులలోగా అధీకృత సమాచారం ఇవ్వకపోయినా ఆ విద్యార్థికి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వాలని ఏపీఎంసీని ఆదేశించింది. ఇదే విషయంపై మరో నలుగురు ఎఫ్ఎంజీ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్‌పైనా తీర్పునిస్తూ దీనికి సంబంధించి పర్మెనెంట్ రిజిస్ట్రేషన్‌ను ఎందుకివ్వడంలేదో సమగ్ర మౌఖిక ఆదేశాలను నెలలోపు జారీ చేయాలని ఈ నెల 4న హైకోర్టు మరో తీర్పునిచ్చింది ( ఈ రెండవ తీర్పు అధికార ప్రతి అందాల్సి ఉంది)

### రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత కోరిన అంశాలు

ఈ నేపథ్యంలో ఎఫ్ఎంజిల ఇంటర్న్‌షిప్ విషయాన్ని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో చర్చించిన మీదట ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు కొన్ని అంశాలపై స్పష్టత కోరుతూ ఈనెల 5న ఎన్ఎంసీకి లేఖ రాశారు. కొవిడ్-19, రష్యా -ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం కారణంగా రాష్ట్రానికి తిరిగివచ్చి ఆన్‌లైన్లో వైద్య విద్యను చేపట్టిన ఎఫ్ఎంజీలు ఎంతకాలం ఆఫ్‌లైన్ ద్వారా చదవాలన్న అంశంతో పాటు ఆయా దేశాలు జారీ చేసే కాంపన్సేషన్ స్టడీ సర్టిఫికెట్‌లో ఎటువంటి వివరాలను పొందుపర్చాలనే అంశాలపైనా స్పష్టత ఇవ్వాలని ఎన్ఎంసీని కృష్ణబాబు కోరారు. వీటితో పాటు ఆన్‌లైన్ విద్యకు బదులుగా ఆఫ్‌లైన్‌లో చదవడానికి విద్యా కాలాన్ని పొడిగించాలా అనే అంశంపై కూడా ఆయన స్పష్టత కోరారు.

### రాజీకి చోటులేదు: ఎన్ఎంసీ

పై అంశాలపై ఎన్ఎంసీ స్పందన రాష్ట్ర ప్రభుత్వానికి గురువారం అందింది. ఎన్ఎంసీ రాష్ట్రానికి పంపిన లేఖలో... వైద్య విద్యలో అంతర్భాగమైన క్లినికల్ కోర్సుల ప్రాధాన్యతను వివరిస్తూ ఈ కోర్సులకు సంబంధిన విద్యను ఆన్‌లైన్ ద్వారా అభ్యసించడం వీలు కాదని స్పష్టం చేసింది. వైద్యవిద్య కేవలం పుస్తకాల పఠనానికే పరిమితం కాదని, అతిముఖ్యమైన క్లినికల్ నైపుణ్యాన్ని, ప్రజల ప్రాణాలను కాపాడడానికి తగు నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని కూడా వైద్య విద్యార్థులు పెంపొందించుకోవాలని, ఈ విషయంలో ప్రమాణాలతో రాజీపడితే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని, అసమగ్ర వైద్య విద్యనభ్యసించే వారితో సమాజానికి తీవ్ర ముప్పు ఎదురవుతుందని స్పష్టం చేసింది.

ఈ మేరకు విదేశాల్లో వైద్య విద్యనభ్యసించే వారిలో భారత దేశంలో వైద్య వృత్తి చేపట్టడానికి అవసరమైన అర్హతలు కల్పించే నిమిత్తం 2021నుంచి పలు మార్గదర్శకాలు, పబ్లిక్ నోటీసులు ఇచ్చామని, విదేశీ వైద్య విద్యార్థులకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ జారీ చేసే ముందు వాటిని తూచా తప్పకుండా పాటించాలని, ఈ బాధ్యత వివిధ రాష్ట్రాల వైద్య సంఘాలదేనని ఎన్ఎంసి తేల్చిచెప్పింది.

ఎన్ఎంసీ ఇచ్చిన 7 పేజీల వివరణలో... ఈ దిశగా 2021లో జారీ చేసిన ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ లైసెన్షియేట్ మరియు కంపల్సరీ రొటేటింగ్ మెడికల్ ఇంటర్న్‌షిప్ రెగ్యులేషన్స్‌ను ప్రస్తావించింది. ఈ నియమాల ప్రకారం వివిధ దేశాల్లో సాధారణ పరిస్థితుల్లో పూర్తిగా ఆఫ్‌లైన్ ద్వారా వైద్య విద్యనభ్యసించిన వారందరూ స్వదేశంలో తప్పనిసరిగా ఒక సంవత్సరం పాటు ఇంటర్న్‌షిప్ చేయాలని పేర్కొంది. దీంతో పాటు కొవిడ్-19, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో 7-12-2023, 19-6-2024న జారీ చేసిన పబ్లిక్ నోటీసులను ఎన్ఎంసీ ప్రస్తావిస్తూ...వీటి ప్రకారం ఆన్‌లైన్ విద్యనభ్యసించిన కాలాన్ని బట్టి స్వదేశానికి తిరిగి వచ్చి 1 లేదా 2 సంవత్సరాలు అదనంగా ఇంటర్న్‌షిప్ చేయాల్సి ఉంటుందని, విదేశీ వైద్య విద్యార్థుల పాస్‌పోర్టుల్లో పేర్కొన్న వివరాల మేరకు అదనంగా ఇంటర్న్‌షిప్ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

### అవసరమైతే విద్యా కాలాన్ని పొడిగించాలి

ఆయా విదేశాల్లోని వైద్య విద్యాసంస్థలు జారీ చేసే కాంపెన్సేషన్ స్టడీ సర్టిఫికెట్లలో ఆన్‌లైన్ విద్యకు బదులుగా ఆఫ్‌లైన్ విద్యకు సంబంధించిన పూర్తి వివరాలను పొందుపర్చాలని ఎన్ఎంసీ తేటతెల్లం చేసింది. ఆ పత్రాల్లో ఇంటర్న్‌షిప్ నియమాల మేరకు సాధారణ విద్యాకాలాన్ని ఏ మేరకు పొడిగించారో, ఆ కాలంలో ఏయే క్లినికల్ కోర్సులను ఎంతకాలంపాటు అభ్యసించారో వివరంగా తెలపాలని స్పష్టం చేసింది. దీంతో పాటు కాంపన్సేషన్ స్టడీ పత్రాలను ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు అధీకృతం చేయాల్సి ఉంటుందని ఎన్ఎంసీ తెలిపింది.

ఈ విధంగా ఇంటర్న్‌షిప్‌నకు సంబంధించిన విషయాలపై స్పష్టతనిచ్చిన ఎన్ఎంసీ.. రాష్ట్ర హైకోర్టు జులై 9న ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా ఏపీ వైద్య సంఘం చర్యలు తీసుకుంటే ఇంటర్న్‌షిప్ విషయంలో ఏకపక్షంగా నియమాలను సడలించినట్లవుతుందని అభిప్రాయపడింది. దేశవ్యాప్తంగా ఒకే రకమైన వైద్య విద్యా ప్రమాణాల సాధన కోసం ఎన్ఎంసీ రూపొందించిన నియమాల స్ఫూర్తికి దీంతో విఘాతమేర్పడుతుందని పేర్కొంది. ఈ కారణంగా జులై 9న రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు చేపట్టడానికి అదనపు సమయాన్ని కోరుతూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో రివ్యూ పిటిషన్ వేయాలని ఏపీఎంసీకి ఎన్ఎంసీ సూచించింది.

ఇలాఉంటే మరో నలుగురు ఎఫ్ఎంజి వైద్యులు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈనెల 4న రాష్ట్ర హైకోర్టు తీర్పునిస్తూ వీరికి సంబంధించి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ మంజూరు చేయకపోవడానికి ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం కారణాలేంటో వివరిస్తూ సమగ్ర మౌఖిక ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించింది.

జులై 9న హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడానికి ఈ నెల 8వ తేదీ ఆఖరి రోజు కావడంతో, ఎన్ఎంసీ ఇచ్చిన స్పష్టీకరణల నేపథ్యంలో ఆ తీర్పును అమలుపరచడానికి అదనపు సమయాన్ని కోరడంతోపాటు ఇంటర్న్‌షిప్ విషయంలో రెండు తీర్పులకు సంబంధించి స్పష్టత కోరుతూ రాష్ట్ర వైద్య సంఘం ఒక రోజు ముందే 7వ తేదీన హైకోర్టులో రివ్యూ పిటిషన్ ను దాఖలు చేసింది.

విదేశీ వైద్య విద్యార్థుల పర్మెనెంట్ రిజిస్ట్రేషన్ అంశాన్ని పరిష్కరించే నిమిత్తం ఆయా అంశాలపై ఎన్ఎంసీతో చర్చించడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర వైద్య సంఘం చైర్మన్, రిజిస్ట్రార్ గత నెల 7, 8 తేదీల్లో ఢిల్లీలో ఎన్ఎంసీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. చివరికి విదేశీ వైద్య విద్యార్థుల ఇంటర్న్‌షిప్ నియమాల విషయంలో రాజీపడడానికి తావులేదని భారతీయ వైద్య సంఘం స్పష్టం చేయటంతో హైకోర్టులో ఏపీఎంసీ రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది.

# కొండపి ప్రభుత్వ ఆస్పత్రిలో సిజేరియన్ డెలివరీ

## - వైద్యులకు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందనలు

కొండపి (చైతన్యరథం): కొండపి ప్రభుత్వ ఆసుపత్రి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్-సీహెచ్‌సీ)లో మహిళకు సిజేరియన్ డెలివరీ చేసిన వైద్య బృందానికి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందనలు తెలిపారు. గురువారం నాడు ప్రకాశం జిల్లా కొండపి మండలం గుర్రపడియకు చెందిన సొంగా గౌతమి పురిటి నొప్పులతో ఆస్పత్రిలో చేరింది. సాధారణ కాన్పు కష్టంగా మారిన తరుణంలో వైద్యులు సిజేరియన్ డెలివరీ చేశారు. తల్లి, బిడ్డ సురక్షితంగా ఉన్నారు. ఈ సందర్భంగా గైనకాలజిస్ట్ డా. కె నాగమణి, డా.గీత, డా.నిఖిల్, డా. వరుణ్ తేజ్, ఆసుపత్రి సిబ్బందిని మంత్రి డా.స్వామి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...కొండపి ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటిసారి సిజేరియన్ డెలివరీ చేయడం అభినందనీయమని, ఇది ఆసుపత్రిలో అందుతున్న నాణ్యమైన వైద్యసేవలకు నిదర్శమన్నారు. కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కావాల్సిన పరికరాలు ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పేదలు వైద్యం కోసం ఆర్థికంగా చితికి పోకూడదనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని, అందుకనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి డా.స్వామి తెలిపారు.



## డంపింగ్ యార్డ్ లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దుతాం : మంత్రి నారాయణ

● అక్టోబర్ 2 నాటికి చెత్త విముక్త గ్రీన్ ఏపీగా తీర్చిదిద్దే చర్యలు చేపడతాం

● అల్లిపురం డంపింగ్ యార్డును అధికారులతో కలిసి పరిశీలన



అల్లిపురం (చైతన్యరథం): రానున్న మూడు సంవత్సరాల వ్యవధిలో దేశంలో ఎక్కడా లేనివిధంగా డంపింగ్ యార్డ్ లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దడం జరుగుతుందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. అల్లిపురం తొమ్మిదో డివిజన్లో ఉన్న డంపింగ్ యార్డ్‌ను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... గత సంవత్సరం అక్టోబర్ 2-2024న స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఈ సంవత్సరం అక్టోబర్ 2,2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను చెత్త విముక్త గ్రీన్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 85 లక్షల చెత్తను వారసత్వ సంపదగా ఉంచి పోయిందని ఆయన అన్నారు. ఇప్పటివరకు 65 లక్షల టన్నుల చెత్తను తొలగించడం జరిగిందన్నారు. రోజుకు 26 వేలు టన్నుల చెత్తను చేయడం జరుగుతుందని, దానిని 4 రోజుకి 30 వేల టన్నుల చెత్తను తొలగించే విధంగా చర్యలు చేపట్టినట్లయితే లక్ష్యాలను చేరుకోవడం జరుగుతుందన్నారు. మూడు ప్రదేశాలలో డంపింగ్ యార్డ్‌లు ఉన్నాయన్నారు. అల్లిపురం, దొంతాలి వద్ద రెండు చెత్త డంపింగ్ యార్డ్‌లు ఉన్నాయని అన్నారు. సెప్టెంబర్ నాటికల్లా డంపింగ్ యార్డులలో చెత్తను నివారించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుంటూరు, విజయవాడ వంటి నగర ప్రదేశాలలో డంపింగ్ యార్డ్ లేవని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు రెండు మాత్రమే పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. కొత్తగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా టెండర్లు త్వరలో పిలవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, రెవెన్యూ డివిజన్ అధికారి అనూష, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, రాష్ట్ర ఎస్సీసెల్ సెక్రటరీ.. కువ్వరపు నాగేశ్వరరావు, సుబ్బలక్ష్మి, శివతేజ, శ్రీహరి ప్రసాద్, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం



శ్రీకాకుళం (చైతన్యరథం): చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిర్ జరిగిన చేనేత దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు నేతన్న భరోసాను రూ.24వేల నుంచి రూ.25 వేలకు పెంచారని, మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. చేనేత వస్త్రాలు ఇ కామర్స్ ద్వారా అమ్మేందుకు, నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పలువురు చేనేత కార్మికులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ రమేష్ కృష్ణ, హ్యాండ్లూమ్స్ ఏడీ టి.జనార్దన్‌రావు, రెడ్ క్రాస్ సెక్రెటరీ జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన అతిది గజపతి



విజయనగరం రూరల్ (చైతన్యరథం): ప్రజా వినతులను అధికారులు, ఉద్యోగులు పరిష్కరించే బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు సూచించారు. శుక్రవారం తన కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజా వినతులకు పరిష్కారం చూపుతామని ఆమె పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించాలని విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని డివిజన్లు, పంచాయతీల ప్రజలు ఎమ్మెల్యే అదితిని కలిసి పలు సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలు అందించారు.

## అట్టహాసంగా ప్రారంభమైన ఏపీఎల్ సీజన్ -4

● ముఖ్యఅతిథులు హాజరైన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, హీరో వెంకటేష్



విశాఖపట్నం (చైతన్యరథం): ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ -4 శుక్రవారం సాయంత్రం ఏసీఏ - విడిసిఎ మైదానంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా టాలీవుడ్ నటి ప్రగ్యా జైస్వాల్ నృత్య ప్రదర్శన, ఏపీఎల్ సీజన్ -4 థీం సాంగ్ రూపొందించిన మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ పాకాల సంగీత ప్రదర్శన ప్రేక్షకులకు అలరించాయి. ఈ వేడుకలో లేజర్, డ్రోన్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర విమానయాన మంత్రి కె. రామ్మోహన్ నాయుడు, ఏపీఎల్ సీజన్ బ్రాండ్ అంబాసిడర్ వెంకటేష్‌కి ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ స్వాగతం పలికారు. ఏపీఎల్ సీజన్ 4 ప్రారంభోత్స వేడుకలకి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎంపీ ఎమ్.శ్రీ భరత్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.మాధవ్ హాజరయ్యారు. ఈ ఏపీఎల్ సీజన్ -4 ట్రోఫీ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీఎల్ సీజన్ బ్రాండ్ అంబాసిడర్ వెంకటేష్, ఏపీఎల్ సీజన్‌లో తలపడే ఏడు జట్లు టీమ్ కెప్టెన్స్‌తో ట్రోఫిని ఆవిష్కరించారు. అనంతరం ఏపీఎల్ సీజన్ 4 మొదటి మ్యాచ్‌లో తలపడిన కాకినాడ కింగ్స్ వర్సెస్ అమరావతి రాయల్స్ జరిగిన మ్యాచ్‌ను గ్యాలరీలో కూర్చొని వీక్షించారు. అలాగే ఏపీఎల్ సీజన్ ప్రారంభోత్సవ వేడుకలకి హాజరైన విద్యార్థులకు స్నాక్స్, విందు ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... విశాఖపట్నం వేదికగా ఏపిఎల్ సీజన్ -4 ప్రారంభం కావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఏపీఎల్ లీగ్ సీజన్-4 విశాఖ వేదికగా కావటం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ఏపీఎల్ సీజన్ 4 మ్యాచ్ లను భారీ ఎత్తున నిర్వహించబోతున్నామని, ఈ సంవత్సరం మొత్తం ఏడు జట్లు పాల్గొంటున్నాయని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి వచ్చిన ఆటగాళ్లను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఏపీఎల్ సీజన్ -4 భారీ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బొబ్బిలి ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా : బేబినాయన



బొబ్బిలి (చైతన్యరథం): బొబ్బిలి ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయిన తమ పూర్వీకుల వారసత్వాన్ని కొనసాగించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. ఆర్వీజికే రంగారావు బహదూర్ (పెదరాజా) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రాజా కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "మా నాన్న ఆర్వీజికే రంగారావు నిత్య విద్యార్థిగా ఉండేవారు. కొత్త విషయాలను తెలుసుకుని పది మందికి ఆయనలో ఉన్న జ్ఞానాన్ని పంచేవారు. పార్లమెంటు, శాసన మండలి సభ్యుడిగా రాజకీయాల్లో పేరు తెచ్చుకున్నారు. తాత ఆర్‌ఎస్‌ఆర్కే రంగారావు ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రిగా చేసినా ఒక ముఖ్యమంత్రి కొడుకుగా మా నాన్నలో ఏమాత్రం గర్వం ఉండేది కాదు. 1966లో రాజా కళాశాల స్థాపించారు. ఈ ప్రాంతానికి విద్యాపరంగా అనేక సేవలు అందించారు. ఆయన ఆశయాలను, కలలను ముందుకు తీసుకెళ్లేందుకు వారసుడిగా నేను కృషి చేస్తా" అని అన్నారు. అంతకుముందు పెదరాజా స్మృతివనంలో కొత్తగా నిర్మించిన విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన నేతలు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

## చురుగ్గా నైరుతి రుతుపవనాలు... నేడు రేపు వర్షాలు



విశాఖపట్నం (చైతన్యరథం): వర్షాకాలంలో వేసవి తరహా వాతావరణంతో అవస్థలు పడుతున్న రాష్ట్ర ప్రజలకు ఉపశమనం లభించనుంది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు మళ్లీ చురుగ్గా మారేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. వీటి ప్రభావంతో శనివారం తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు జోరందుకుంటాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. రాబోయే రెండు వారాల్లో ఎక్కువ రోజులు వర్షాలు కురిసేందుకు అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది.

**ఈ నెల 13 నాటికి అల్పపీడనం** : రాష్ట్రంలో ఆగస్టు నెల ప్రారంభం నుంచి వేడి, ఉక్కపోత వాతావరణం నెలకొంది. పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల కారణంగా మేఘాలు కమ్ముకుంటున్న నేపథ్యంలో శుక్రవారం నుంచి ఎండ తీవ్రత తగ్గే అవకాశముందని, ఈ సీజన్ చివరి వరకు రుతుపవనాలు చురుగ్గా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వారం రోజులుగా పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. దీంతో ఈ నెల 13 నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. ఇది పశ్చిమ దిశగా కదులుతుందని అంచనా. తర్వాత వెనువెంటనే అల్పపీడనాలు ఏర్పడతాయని, తుపాన్లుగా బలపడే పరిస్థితులు ఉన్నాయని కొన్ని వాతావరణ నమూనాలు అంచనా వేస్తున్నాయి.

**215.6 మి.మీ. వర్షపాతం నమోదు** : రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత రాష్ట్రంలో ఇప్పటి వరకు చెప్పుకోదగ్గ వర్షాలు పడలేదు. జూన్, జులై నెలల్లో రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళిక సొసైటీ వెబ్‌సైట్‌లోని వివరాల ప్రకారం జూన్ 1 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో సగటున 288.8 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 215.6 మి.మీ. నమోదైంది. 'ఈ నెలలో విస్తారంగా వర్షాలు కురిసేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. గతంలో మాదిరిగా ఏకధాటిగా వాన కురిసే పరిస్థితులు తక్కువ. సెప్టెంబరు నాటికి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుంది' అని ఐఎండీ మాజీ డైరెక్టర్ జనరల్ కేజే రమేశ్ పేర్కొన్నారు.

**నేడు, రేపు భారీ వర్షాలు** : రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో శుక్ర, శనివారాల్లో, తర్వాత మంగళ, బుధవారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శుక్రవారం పల్నాడు, ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. గురువారం నెల్లూరు, కోనసీమ, కాకినాడ, వైఎస్సార్ కడప, అనకాపల్లి, ప్రకాశం, అనంతపురం, ఏలూరు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా నెల్లూరు జిల్లా వింజమూరులో 73.5 మి.మీ. వర్షపాతం నమోదైంది.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

●ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు (చైతన్యరథం): ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా కూటమి పాలన సాగుతుందని అందులో భాగంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం నిర్వహించే గ్రీవెన్స్‌లో భాగంగా కొవ్వూరులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో పలువురు ఎమ్మెల్యేకి అర్జీలు ఇచ్చారు. రోడ్లు, కాలువల నిర్మాణం వంటి కనీస వసతులపై అధికంగా విజ్ఞప్తులు వస్తున్నాయని, గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కనీస వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.


## చంద్రబాబు పాలన బీసీలకు స్వర్ణయుగం : లుక్కా

●బార్బర్ షాప్‌లకు రూ.200 యూనిట్ల ఉచిత విద్యుత్ హర్షణీయం



విజయవాడ (చైతన్యరథం): చంద్రబాబు పాలన బీసీలకు స్వర్ణయుగమని రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ వ్యాఖ్యానించారు. బీసీలలో గౌడ కులస్తులకు ఎన్నికల్లో హామీలో భాగంగా మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తానన్న హామీని నిలబెట్టుకున్నారని, అలాగే బారుషాపుల్లో కూడా 50 శాతం సబ్సిడీ ఫీజుతో కేటాయిస్తానని తీసుకున్న నిర్ణయంపై లుక్కా హర్షం వ్యక్తం చేశారు. బీసీలలో చేనేత కళాకారులకు ఎన్నికల హామీలో భాగంగా చేతి మగ్గం నేసే వారికి 200 యూనిట్లు కరెంటు ఉచితంగా, మిషన్‌తో మగ్గం నేసే వారికి 500 యూనిట్లు ఉచితంగా మరియు ఆర్థిక సహాయం కింద ప్రతి చేనేత కళాకారుని కుటుంబానికి 25 వేల రూపాయలు చొప్పున ఇస్తానని ప్రకటించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసారు. బీసీలలో నాయి బ్రాహ్మణులకు ఎన్నికల హామీల్లో భాగంగా వారి బార్బర్ షాప్‌లకు 200 యూనిట్ ఉచితంగా కరెంటు, ప్రతి దేవాలయ కమిటీలో ఒక నాయి బ్రాహ్మణుడు ఉండేవిధంగా చర్యలు తీసుకొని అమలుపరుస్తున్నారన్నారు. బెస్త అగ్నికుల క్షత్రియులకు సముద్రంలో వేట ఆపిన సమయంలో ప్రతి కుటుంబానికి రూ.20,000 చొప్పున చేపల వేటాడే వారికి ఆర్థిక సహాయం ఇప్పటికే అందజేయడం జరిగిందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో బీసీలకు అందవలసిన పథకాలన్నీ అటకెక్కించాడని, గత ఐదు సంవత్సరాలు బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా దెబ్బ తిన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గత చంద్రబాబు ప్రభుత్వంలో బీసీలకు ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్లలో 10 శాతం తగ్గించి, కేవలం 24 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపాడని, దీని వలన రాష్ట్రంలో దాదాపు 16,300 మంది బీసీలకు రాజకీయ నాయకత్వం రాకుండా అడ్డుకున్నాడని విమర్శించారు.మరల ఇప్పుడు చంద్రబాబు పాలనలో, అసెంబ్లీ సాక్షిగా బీసీలకు తిరిగి 33 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీల రాజకీయ అభివృద్ధికి బాటలు వేశారన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



పెడన (చైతన్యరథం): సీఎంఆర్ఎఫ్ పేదలకు ఒక సంజీవనిలా మారిందని, అనారోగ్య కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో ఉపయోగపడుతున్నాయని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. శుక్రవారం నియోజకవర్గానికి చెందిన పలువురికి తన సిఫారస్సుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. 23 మందికి రూ.19.67 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతున్నదని, ఇంటి పెద్ద కొడుకుగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎంఆర్ఎఫ్ ఆసరాగా నిలుస్తుందన్నారు. తాము అడిగి వెంటనే సాయం అందజేసిన ఎమ్మెల్యే కగిత కృష్ణప్రసాద్‌కు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీలో ఈ-కోర్టుల అమలుకు తీసుకున్న చర్యలేంటి?

● పార్లమెంట్ వేదికగా కేంద్రన్యాయశాఖ మంత్రిని ప్రశ్నించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఢిల్లీ/ ఏలూరు (చైతన్యరథం): ఈ-కోర్టుల అమలుకు తీసుకున్న చర్యలేంటని పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా లోక్‌సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. దేశంలోని న్యాయస్థానాలన్నింటిలో సాంకేతిక సౌకర్యాలు కల్పించి "ఈ-కోర్టులు"గా మార్చే ప్రక్రియలో భాగంగా సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కమిటీతో సమన్వయం చేసుకుంటూ "ఈ-కోర్టులు" ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ తెలియజేశారు. దేశవ్యాప్తంగా ఈ-కోర్టుల ద్వారా ఇప్పటివరకు రూ.18.57 లక్షల కేసులు విచారణ జరిగాయని, NSTEP సాంకేతిక వ్యవస్థ ద్వారా సమన్ల జారీని సులభతరం చేసినట్టు కేంద్రమంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే 188 న్యాయస్థానాలకు 10 నుంచి 100 MBPSతో కూడిన WAN కనెక్టివిటీ ఇచ్చామని చెప్పారు. ఈ-కోర్టు ప్రాజెక్టులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫేజ్ 1, 2లో హైకోర్టుతో పాటు 598 ఉపకోర్టులు ఈ ప్రాజెక్టు పరిధిలోకి తీసుకురాగా మరో 51 కోర్టులలో కూడా సాంకేతిక సౌకర్యాలు కల్పించే పని జరుగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 649 కోర్టులు ఈ -ప్రాజెక్టు కింద ఎంపిక చేయగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 48 కోర్టులు ఈ ప్రాజెక్టు కింద అనుసంధానించబడ్డాయని కేంద్ర మంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్టు కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటివరకు 3,831 మంది న్యాయాధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు, 8.4 కోట్ల కోర్టు రికార్డులు డిజిటల్ చేయబడినట్లు కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ వెల్లడించారు. ఈ-కోర్టు ప్రాజెక్టు కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటివరకు రూ75 కోట్లకు పైగా ఖర్చు చేయగా, మరో రూ.15.8 కోట్ల నిధులను విడుదల చేశామని మంత్రి తెలిపారు.

# గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన పాలన

● కాజులూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి సుభాష్



కాజులూరు (చైతన్యరథం): సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందించటంతో పాటు, అధికారులు ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం కాజులూరు మండలం బందనపూడి గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే రూ.4.5 లక్షలతో చెత్త నుంచి సంపద తయారు చేసే(ఎస్ డబ్ల్యు పిసి) షెడ్డు, రూ.4.28 లక్షలతో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనును మంత్రి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం తగిన నిధులు వెచ్చించి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రజల మౌలిక సదుపాయాలు తీర్చేందుకుగాను నిధులు వెచ్చించి, ప్రజా ప్రతినిధులు, అధికారుల ద్వారా మెరుగైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఏడాది కాలంలోనే రూ.125 కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.30 లక్షల నూతన కరెన్సీ నోట్లతో కడియపులంకలో కరెన్సీ లక్ష్మీ

కడియం (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక శ్రీ పుంతలో ముసలమ్మ అమ్మవారిని రూ. 30 లక్షల నూతన కరెన్సీ నోట్లతో అలంకరించారు. శ్రావణమాసం వరలక్ష్మి దేవి వ్రతం సందర్భంగా శుక్రవారం ఈ అలంకరణ చేశారు. ధనలక్ష్మి అమ్మవారిగా శ్రీ ముసలమ్మ తల్లి దర్శనమిచ్చారు. ధనలక్ష్మి దేవిగా కొత్త నోట్లతో అమ్మవారి ఆలయం శోభాయమానంగా కళకళలాడిపోతుంది. అమ్మవారిని దర్శించుకొనేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయానికి పోటెత్తారు. శ్రావణ శుక్రవారం కావడంతో మహిళలు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు.

# ప్రజల నమ్మకమే కూటమి అభ్యర్థుల్ని గెలిపిస్తుంది : ప్రత్తిపాటి

●పులివెందుల, ఒంటిమిట్ట ఉపఎన్నికపై టీడీపీ ఎమ్మెల్యే స్పందన



చిలకలూరిపేట (చైతన్యరథం): గత ఐదేళ్ల జగన్ పాలనతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజానీకం.. ప్రస్తుతం కూటమిప్రభుత్వంలో ప్రశాంతంగా, సంతోషంగా ఉన్నారని మరలా జగన్‌ను.. వైసీపీని నమ్మి తమస్వేచ్ఛను కోల్పోవడానికి వారు సిద్ధంగా లేరని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. ఉమ్మడి కడపజిల్లా ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు ప్రత్తిపాటి మంత్రి ఫరూక్, శాప్ ఛైర్మన్ రవినాయుడుతో కలిసి ఒంటిమిట్టలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలో కూటమిపార్టీల విజయం నల్లేరుపై నడకేనని.. జగన్ మార్క్ అరాచకాలతో అల్లాడిపోతున్న పులివెందుల ప్రజానీకానికి అండగా నిలవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కూటమిప్రభుత్వ ఏడాదిపాలనను చూసిన ప్రజలు మరో ప్రభుత్వం గురించి.. మరో నాయకుడి గురించి ఆలోచించే పరిస్థితి లేదన్న ప్రత్తిపాటి.. జగన్ ఐదేళ్ల పాలనతో స్వేచ్ఛా..సంతోషాలను కోల్పోయిన ప్రజలు నిత్యం భయభ్రాంతులతో జీవించారన్నారు. చంద్రబాబు నాయకత్వం.. అనుభవంతో రాష్ట్రంలో దేశంలో ఏ ప్రభుత్వం అమలుచేయని పథకాలు అందించడంపై ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ప్రత్తిపాటి చెప్పారు. తల్లికి వందనం.. ఉచిత గ్యాస్ సిలిండర్లతో పాటు త్వరలోనే ఉచిత బస్సుప్రయాణంతో చంద్రబాబు మహిళల మనసులు చూరగొన్నారని ప్రత్తిపాటి తెలిపారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చేపట్టిన పీ-4 పథకాన్ని అవహేళన చేస్తున్నవారు.. ఆ పథకం అమలై ఫలితాలు పేదలకు అందాక తలదించుకుంటారని ప్రత్తిపాటి చెప్పారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలో ప్రజలు తప్పకుండా కూటమిఅభ్యర్థుల్ని గెలిపిస్తారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. పులివెందుల జడ్పీటీసీ గెలుపుకోసం జగన్ అక్రమాలు... అరాచకాలు.. రౌడీయిజాన్ని నమ్ముకున్నాడని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలు సహనం కోల్పోతే జగన్ ..ఆయన పార్టీ ఒక్క నిమిషం కూడా రాష్ట్రంలో మనుగడ సాగించలేదని మాజీమంత్రి తేల్చిచెప్పారు.

# సాటి మనిషి కష్టాన్ని గుర్తించింది చంద్రబాబే..

**●మానవ నాగరికతా వికాసంలో పుస్తక పఠనం అత్యంత ప్రధానమైనది**



అమెరికా రాజధాని మెట్రో ప్రాంతంలో, భాను మాగులూరి ఆధ్వర్యంలో.. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ను ప్రవాసాంధ్రుల తల్లిదండ్రులు సత్కరించారు.. ఈ సందర్భంగా గోనుగుంట్ల కోటేశ్వరరావు, మన్నవ సుబ్బారావు, చల్లా జక్కి రెడ్డి, భాను మాగులూరి మాట్లాడుతూ.. మానవత్వంతో తెలుగుదేశం ప్రభుత్వం దివ్యాంగులకు, వృద్ధులకు, వితంతువులకు దేశంలో ఎక్కడ లేని విధంగా, పెన్షన్ లు పంపిణీ చేస్తున్నది. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయము చేసుకుంటూ, రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుంది. దివ్యాంగులకు పార్టీలో ప్రాధాన్యత నిచ్చారు. వికలాంగులకు పెన్షన్ ఆరు వేలు, పది వేలు, పదిహేను వేలు చొప్పున ఇచ్చి ఆదుకుంటున్నారు. భగవంతుడు మనకిచ్చిన శక్తిని, యుక్తిని, సంపదనూ, అధికారాన్ని సమాజ హితానికి ఖర్చుపెట్టాలి. మంచిపుస్తకం మంచి నేస్తంతో సమానం.. అన్ని రకాల ఆధునిక ప్రసార మాధ్యమాల కన్నా పుస్తకం గొప్పదనేది అందరం గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో చామర్తి శ్రావ్య, బోనాల రామకృష్ణ, దొప్పలపూడి అరుణ్ కుమార్, పునుగువారి నాగిరెడ్డి, బండి సత్తిబాబు, నంబూరి చంద్రనాథ్, చల్లా సుబ్బారావు, వనమా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో దొంగ నోట్ల కలకలం... ఇద్దరి అరెస్టు



గుంటూరు (చైతన్యరథం): ఇటీవల పలుచోట్ల దొంగనోట్లు కలకం సృష్టిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా పలువురు పోలీసులు చిక్కుతున్నారు. ఇంకా పోలీసులకు దొరకకుండా చాలా మందే ఉన్నట్లు తెలుస్తోంది. అందుకు తాజా ఘటనే నిదర్శనం. తొలుత ఒక దుకాణంలో 100 రూపాయలకు 500 రూపాయల నోటు ఇచ్చి, మిగిలిన 400 తీసుకున్నారు. మరో దుకాణంలో ఇదే విధంగా చేస్తుండగా పట్టుబడ్డారు. గుంటూరులో దొంగనోట్ల చెలామణీ కలకలం రేపింది. నగరంలోని రత్నగిరికాలనీలో ఓ అపార్ట్‌మెంట్లో నివాసం ఉంటున్న గోపిరెడ్డి, జ్యోతి నకిలీ 500 రూపాయల నోట్లు మారుస్తూ పోలీసులకు చిక్కారు. గురువారం రాత్రి పట్టాభిపురం ప్రధాన రహదారిలో తోపుడు బండిపై వద్దకు వెళ్లి ఇద్దరు 100 రూపాయలకు శనక్కాయలు కొనుగోలు చేసి 500 నోటు చిరు వ్యాపారికి ఇచ్చారు. ఆయన వారికి నాలుగు వందలు తిరిగి ఇచ్చారు. తర్వాత అక్కడే ఉన్న బెంగుళూరు అయ్యంగారి బేకరీకి వెళ్లి కూల్‌డ్రింక్ తీసుకుని మరో 500 రూపాయల నోటు ఇచ్చారు. అక్కడ వ్యాపారి మిగతా నగదు ఇచ్చే క్రమంలో నోటు పల్చగా ఉండటం గమనించి అనుమానం వచ్చి కేకలు వేశారు. దీంతో గోపిరెడ్డి, జ్యోతి 500 రూపాయల నోటు వెనక్కి తీసుకుని 100 రూపాయలు ఇచ్చి హడావుడిగా వెళ్లేందుకు ప్రయత్నించారు. ఇంతలో జనం గుమిగూడి అక్కడి నుంచి గోపిరెడ్డి, జ్యోతిని ముందుకు కదలనివ్వకుండా నిలదీశారు. మా సోదరుడు రామిరెడ్డి పోలీస్ డిపార్ట్‌మెంట్ అంటూ గోపిరెడ్డి బెదిరింపులకు దిగారు. సమాచారం అందుకున్న పట్టాభిపురం పోలీసులు అక్కడకు చేరుకుని ఆ ఇద్దరినీ విచారించారు. హైదరాబాద్‌లో కన్సల్టెన్సీ ఉందని మాయమాటలు చెప్పి నిందితులు తప్పించుకునేందుకు ప్రయత్నించారు. పోలీసులు గోపిరెడ్డిని అదుపులోకి తీసుకునే క్రమంలో వారి ద్విచక్ర వాహనం వద్ద ఉన్న బ్యాగ్‌ను ముఠాలోని మరొకరు తీసుకుని పరారయ్యారు. గోపిరెడ్డి ఇంటికి వెళ్లి సోదాలు నిర్వహించిన పట్టాభిపురం పోలీసులు, పొంతన లేని సమాధానాలు చెబుతుండడంతో అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# గ్రీన్ హైడ్రోజన్ నౌకల దిశగా భారత్ తొలి అడుగు

**● ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశ్నకు కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ లిఖితపూర్వక లేఖ**



ఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం): గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత నౌకల అభివృద్ధిలో దేశం ముందడుగు వేసింది. పర్యావరణానికి అనుకూలంగా, నావిక రవాణా రంగాన్ని నూతన దిశలో తీసుకెళ్లే లక్ష్యంతో హైడ్రోజన్ ఇంధనాన్ని వినియోగించే నౌకలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని కేంద్ర నౌకాశ్రయాలు, నౌకాయాన, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. లోక్‌సభలో శుక్రవారం గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత నౌకల అభివృద్ధిపై కేంద్ర నౌకాశ్రయాలు, నౌకాయాన, జలమార్గాల మంత్రి శాఖను ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశ్నించగా ఆ శాఖ కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ లిఖిత పూర్వకంగా బదులిచ్చారు. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తిగా హైడ్రోజన్ ఇంధన కణాలతో నడిచే విధంగా కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ సంస్థలు చెరో ఒక నౌకను నిర్మిస్తున్నాయని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. ఈ ప్రయత్నాలను మరింత వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కింద 2025–26 వరకు రూ.115 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. ఈ నిధులను నౌకల రూపకల్పన, సాంకేతిక పరీక్షలు, ప్రయోగాలు, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు వినియోగిస్తారని పేర్కొన్నారు. హైడ్రోజన్ ఆధారిత నౌకల అభివృద్ధి రెండు దశలుగా జరుగుతోందని, ఒకదశలో ఇప్పటికే ఉన్న నౌకలను గ్రీన్ హైడ్రోజన్‌తో నడిచేలా మారుస్తారని, మరోదశలో ముఖ్యమైన నౌకాశ్రయాలలో హైడ్రోజన్ ఇంధనం నింపే సదుపాయాలను అభివృద్ధి చేస్తారని తెలియపర్చారు. ఇందుకోసం షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వి.ఓ.చిదంబరనార్ పోర్ట్ అథారిటీ వంటి సంస్థలను అమలు సంస్థలుగా నియమించారు.

VOCPA ఇప్పటికే 750 క్యూబిక్ మీటర్ల సామర్థ్యంతో అదేవిధంగా దీన్‌దయాళ్ పోర్ట్, పరాదీప్ పోర్ట్ మరియు తూతుకుడి పోర్ట్‌లను హైడ్రోజన్ హబ్‌లుగా అభివృద్ధి చేసే ప్రణాళికను కేంద్రం రూపొందించింది. ఈ ప్రాజెక్టుల కోసం తూతుకుడిలోని వి.ఓ.చిదంబరనార్ పోర్ట్‌లో 750 క్యూబిక్ మీటర్ల సామర్థ్యంతో గ్రీన్ మెథనాల్ బంకరింగ్ సదుపాయాన్ని అభివృద్ధి చేసే ప్రాజెక్ట్ నివేదికను సిద్ధం చేసిందని, దీన్‌దయాళ్ పోర్ట్, తూతుకుడి పోర్ట్, పరాదీప్ పోర్ట్‌లను హైడ్రోజన్ హబ్‌లుగా అభివృద్ధి చేయాలని కేంద్రం లక్ష్యంగా

# సంక్షేమ పాలనకు నిదర్శనం

## సీఎం సహాయ నిధి : గళ్లా మాధవి

**●రూ.33.14 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలకు అండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న సంక్షేమ పాలనకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ నిదర్శనమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.33.14 లక్షల విలువైన చెక్కులను శుక్రవారం నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో 29 మంది లబ్ధిదారులకు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది కేవలం ఒక ఆర్థిక సహాయం మాత్రమే కాదని, ఇది పేదల పాలిట ఒక భరోసా అని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఒక్క సంవత్సరంలోనే రూ.400 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించి వేలాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపారని ఆమె గుర్తుచేశారు. వైద్య చికిత్సలకు నిధులు లేక ఇబ్బందులు పడుతున్న వారికి, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన వారికి, నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సాయం అందుతుందని ఆమె చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 3 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు చేయించామని, నియోజకవర్గ ప్రజలకు సహాయం చేయటానికి తాము సిద్ధంగా ఉంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# భూమన అనుచరుల దాడిని ఖండించిన టీడీపీ నేత నెట్టెం రఘురాం



ఎన్టీఆర్ జిల్లా (చైతన్యరథం): తిరుపతిలో భూమన అనుచరులు దళిత యువకుడిపై దాడిని తాము ఖండిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం వ్యాఖ్యానించారు. విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశంలో నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ... కలియుగ వేంకటేశ్వరరావు స్వామి కొలువైన పవిత్రమైన తిరుమల తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో వైసీపీ అనుచరులు ఒక దళిత యువకుడిపై చేసిన క్రూరమైన దాడిని ఖండించారు. ఈ దాడి దళిత సమాజం మీద వైసీపీ నాయకత్వం చూపిస్తున్న దమనకాండకు నిదర్శనమని, ఈ దారుణమైన ఘటన పుణ్యక్షేత్రమైన తిరుపతిని అపవిత్రం చేయడమే కాక, భూమన కరుణాకరరెడ్డి రౌడీయిజంతో సమాజంలో భయాందోళనలు సృష్టించడానికి స్పష్టమైన ఆధారమన్నారు. రౌడీయిజం చేయడం, ప్రెస్‌మీట్లు పెట్టి శుద్ధపూస స్టేట్‌మెంట్లు ఇవ్వడం ఇదే భూమన నైజమైన రౌడీయిజం చేస్తూ తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర నిత్యం జరుగుతుందన్నారు. మాస్క్ అడిగిన పాపానికి ఏకంగా అధినేత ఒక డాక్టర్‌ని పొట్టన పెట్టుకున్నాడు, అదే పార్టీలో మరో నాయకుడు దళితుడ్ని చంపి డోర్ డెలవరీ చేస్తాడు... ఇంకొకడు గుండు కొట్టిస్తాడు. వైసీపీ ఒక దళిత వ్యతిరేక పార్టీ.. అధికారంలో ఉన్నప్పుడు దళితుల మీద దమనకాండ కొనసాగించారు. అధికారం కోల్పోయిన అదే తీరు కొనసాగిస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. భూమన లాంటి వారి రౌడీయిజం, అక్రమాలను సహించే ప్రసక్తే లేదు. కూటమి ప్రభుత్వం ఎవరినీ వదిలిపెట్టదు. న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకుంటుంది. తిరుమల పవిత్రతను కాపాడేందుకు, సమాజంలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు.

# సోలార్ వినియోగంపై దృష్టి సారించాలి

**●కల్యాణి సోలార్ సంస్థను ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి..!**



పెట్టుమాచర్ల (చైతన్యరథం): సోలార్ విద్యుత్ వినియోగంపై కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి ఒక్కరూ సోలార్ వినియోగంపై దృష్టి సారించాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీశైలం రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణి సోలార్ సంస్థను ఆయన ప్రారంభించారు. అనంతరం సంస్థ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సోలార్ ప్యానెల్స్ కొనుగోలుపై పెద్ద ఎత్తున సబ్సిడీలను ప్రకటించి ప్రోత్సహిస్తుందన్నారు. సోలార్ వినియోగం పెరిగితే.., పవర్ గ్రిడ్ లపై భారం చాలా వరకు తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ద్వారా గృహ, వ్యాపార అవసరాలు వినియోగించుకోగా, మిగులు విద్యుత్ ను పవర్ గ్రిడ్ లు కొనుగోలు చేసే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చెరీస్ టెక్నాలజీ సంస్థ సీఈవో పెమ్మసాని శైలజ, కళ్యాణి సోలార్ నిర్వాహకులు కొండా లీలా శివప్రసాద్, రామ్ లక్ష్మణ్ కుమార్, టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్థంలేని ఆరోపణ పట్టించుకోను

నెల్లూరు, (చైతన్యరథం): వీఆర్ హై స్కూల్ అభివృద్ధిపై ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ ఘాటుగా స్పందించారు. వైసీపీ అర్థంలేని ఆరోపణలంటూ మండిపడ్డారు. పనీపాటూ లేక పనికిమాలిన విమర్శలు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం



## మంత్రి డాక్టర్ నారాయణ అసహనం

ఆయన మీడియాతో మాట్లాడుతూ తనపై మాట్లాడేందుకు ఏమీ లేకపోవడంతో వీఆర్సీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాను చదివిన వీఆర్సీని అభివృద్ధి చేస్తుంటే కొందరు ఓర్వలేక పోతున్నారని వైసీపీ నేతలను ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. పేద పిల్లలకు అన్ని సదుపాయాలతో ఉచితంగా విద్యను అందించడమే తన లక్ష్యమన్నారు. అందులో భాగంగానే నారాయణ విద్యాసంస్థలకు చెందిన మెటీరియల్ సైతం ఇచ్చామని వ్యాఖ్యానించారు. వీఆర్సీ హై స్కూల్‌ను చూసిన తర్వాత మంత్రి నారా లోకేష్ మంగళగిరిలో కూడా ఓ స్కూలును ఆధునికరిస్తున్నారని వెల్లడించారు. ఎవరెన్ని విమర్శలు చేసినా వీఆర్ హైస్కూల్ తరహాలో అన్ని స్కూళ్లను అభివృద్ధి చేస్తానన్నారు. ఇలాంటి చిల్లర విమర్శలు చేస్తే 11 స్థానాల నుంచి వైసీపీ జీరోకి పడిపోవడం ఖాయమని హెచ్చరించారు.



తిరుమలలో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శ్రీ పద్మావతి అమ్మవారిని కేంద్ర మాజీ మంత్రి టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మితో కలిసి ప్రత్యేక దర్శనం చేసుకున్న నెల్లూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్, కుటుంబ సభ్యులు

# సీఎం చంద్రబాబు చొరవతోనే ఊపందుకున్న అభివృద్ధి పనులు

## టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వెల్లడి

నెల్లూరు రూరల్, చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని 29వ డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్‌లో 22.20 లక్షల రూపాయల వ్యయం తో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు స్థానిక ప్రజలతో కలిసి టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చాక, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక 29వ డివిజన్ అభివృద్ధికి కోటి 89 లక్షల రూపాయల నిధులు కేటాయించామన్నారు. రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నెల్లూరు రూరల్‌ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కష్టపడుతున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ప్రజలందరి ఆశీస్సులు ఉండాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్‌లు కనపర్తి గంగాధర్ సాబీర్ ఖాన్, కో క్లస్టర్ ఇంచార్జ్ తిప్పిరెడ్డి మమతారెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్.అస్లాం, నెల్లూరు రూరల్ నియోజకవర్గ దివ్యాంగుల విభాగ అధ్యక్షుడు ఖాదర్ బాషా, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీఎన్టీయూసీ అధ్యక్షుడు జహీర్, 29 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు



గుద్దేటి చెంచయ్య, బీజేపీ నాయకులు మోగరాల సురేష్, టీడీపీ నాయకులు జిలాని, మౌలాలి, కుమార్, పావళ్ళ ప్రసాద్, జయరామ్, సాయి రెడ్డి, సురేష్ రెడ్డి, కమ్రుద్దీన్, మల్లేశ్వరరావు, నారాయణ, నవీన్ రెడ్డి, రెహమాన్, దస్తగిరి, దావూద్, అమర్, ఇస్మాయిల్ ఖాదరి, షాజహాన్, అబ్దుల్ రజాక్, ఆరిఫ్, ఖాదర్ భాష, నరేందర్ రెడ్డి, డాక్టర్ మొహమ్మద్, ముజీర్ అహ్మద్, అంజద్, జహీద్, కృష్ణ, అలీ, షఫీ, సల్మాన్, సికిందర్, వాజిద్, మస్తానమ్మ, రజిని, జనసేన నాయకులు చుక్కల భీమయ్య, శేషయ్య బీజేపీ నాయకులు మల్లి స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మనుబోలు, (చైతన్యరథం): నెల్లూరు జిల్లా మనుబోలు మండలం చెర్లోపల్లి గేటు సమీపంలో సాంకేతిక లోపం కారణంగా గంగా-కావేరి ఎక్స్‌ప్రెస్ (12670) ఇంజన్ వెనుక బోగీలో దట్టమైన పొగలు వ్యాపించాయి. సిబ్బంది మరమ్మతులు చేయడంతో అరగంట తర్వాత రైలు తిరిగి బయల్దేరింది.

# వరద నీటితో పోటెత్తుతున్న శ్రీశైలం

శ్రీశైలం, (చైతన్యరథం): శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టు నుంచి శ్రీశైలంలో 83,242 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 98,676 క్యూసెక్కులుగా నమోదయింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 35,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 28,361 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 878.90గా అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 182.21 టీఎంసీలుగా ఉంది.



# రాష్ట్రానికి మంత్రినైనా ఉరవకొండ అభివృద్ధికి మొదటి కూలీగానే పని చేసా

## హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని రెండింతలు పెంచాం, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం, ఆగస్టు, (చైతన్యరథం): తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపల హంద్రీనీవా కాలువని రెండింతల సామర్థ్యానికి పెంచామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం వజ్రకరూరు మండలం శ్రీరామనగర్ మజారా పడవ వార్డు (బొడిసానిపల్లి) గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి, నాగప్రతిష్ఠ, ధ్వజస్తంభ శిఖర మరియు గ్రామశిల ప్రతిష్ఠ మరియు శ్రీరామనగర్ కాలనీ ప్రారంభోత్సవ కార్యక్రమంలోన్ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈ శుభ కార్యక్రమంలో పాలుపంచుకోవడం చాలా సంతోషం అన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి గుడి



ప్రారంభోత్సవం, కొత్తగా ఒక గ్రామం 40 ఏళ్ళ నివసించేలా ఏర్పాటు చేసుకోవడం ఆనందకరమన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగినా అందులో పాలు పంచుకోవడం తనకెంతో సంతోషమన్నారు. 1994 నుంచి ఇప్పటివరకు రాజకీయ అభివృద్ధిలో, ప్రతి దశలో ప్రజలంతా తనను ఆశీర్వదిస్తూ వచ్చారన్నారు. రాజకీయ ఎదుగుదలలో ఇంతటి మహోన్నత స్థాయికి తీసుకురావడానికి సహకరించిన నాయకులకు, ఉరవకొండ నియోజకవర్గం ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి మొదటి కూలీగానే పని చేస్తానని తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానన్నారు. భగవంతుడు శక్తి ఇచ్చిన మేరకు తాను పనిచేస్తానన్నారు. మనుషులకు చేపలు తెచ్చి పెట్టడం కాదు, చేపలు పట్టడం నేర్పించమని కార్ల్ మార్క్స్ చెప్పారని, మనుషులను వారి కాళ్లపై వాళ్లు నిలబడేలా చేయాలన్నారు. 2019 ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఉరవకొండకి వచ్చి అధికారంలోకి వస్తే మూడు నెలల్లో హంద్రీనీవా పనులు ప్రారంభిస్తామని చెప్పారని, అయితే ఐదేళ్లలో ఒక గంప మన్ను తీయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోపల ఆరు మీటర్ల నుంచి 12 మీటర్లకు వాడుకునేలా కాలువని రెండింతల సామర్థ్యానికి పెంచామన్నారు. తాను ఎక్కడ ఉన్న మనసు ఇక్కడే ఉంటుందన్నారు. హంద్రీనీవా మెయిన్ కెనాల్‌ని పూర్తి చేశామని, తర్వాత పిల్ల కాలువలకు వెళతామని, రోడ్లు వేస్తున్నామని, స్కూల్ భవనాలను రూపుదిద్దే ప్రయత్నం చేస్తున్నామని, చెప్పినట్టుగానే ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇచ్చామని వెల్లడించారు. పెన్షన్లను 4,000 చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేయడంలో రూపాయి ఎలా తీసుకురావాలి, ఎలా ఖర్చు పెట్టాలో నేర్పించే మహిళలే తనకు స్ఫూర్తి అని అన్నారు. 10 లక్షల కోట్ల అప్పు ఉండి, లక్ష కోట్ల బిల్లులున్నా ఉన్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పెన్షన్ల పెంపు పథకాలన్నీ అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తాము ప్రజల కోసమే కష్టమైన పని చేస్తున్నామన్నారు. ప్రజలు, రైతుల జీవితాల్లో వెలుగు రావాలని హంద్రీనీవా కాలువని వెడల్పు చేశామని, తాను వస్తూ కాలవలో నీళ్లు చూస్తే సంతోషం వేసిందన్నారు. గతంలో అభివృద్ధి పనులు చేయలేదని, గతానికంటే రెండింతలు సంక్షేమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనునిత్యం చెబుతున్నారని, అందుకు అనుగుణంగా భవిష్యత్తు కోసం, రేపటి తరం కోసం తాము కష్టపడి పని చేస్తున్నామన్నారు. రైతులు, మహిళల జీవితాల్లో మార్పు రావాలని లక్ష్యంగా కృషి చేస్తున్నామని, చెప్పినటువంటి మాటను ఎంత కష్టమైనా నిలబెట్టుకుంటామన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో అభివృద్ధిని ఇప్పటికే పరుగులు పెట్టిస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో ఉరవకొండ పట్టణంలో 15 రోజులకు ఒకసారి నీళ్లు ఇచ్చేవారని, తమ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే, నూరు రోజుల్లోనే తాము పని చేసి రోజు విడిచి రోజు ఉరవకొండ పట్టణంలో నీరు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గం అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# ఆపద్బాంధవుడు సీఎం చంద్రబాబు

**34మందికి రూ. 20లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల చెక్కులు అందజేసినఎమ్మెల్యే పరిటాల సునీత**



రాప్తాడు నియోజకవర్గంలో 34మందికి 20లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా, ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురం రూరల్ మండలానికి చెందిన 9మంది లబ్ధిదారులకు 5లక్షల 76వేల రూపాయలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆత్మకూరు, అనంత రూరల్, రాప్తాడు మండలాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు, 12లక్షల, 10వేల రూపాయలు, రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు 7లక్షల 90వేల రూపాయల చెక్కులు మంజూరయ్యాయి. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత లబ్ధిదారులకు ఈ చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఏవైనా పెద్ద జబ్బులు వచ్చిన సమయంలో ఆరోగ్యశ్రీ వర్తించక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంటారన్నారు. ఇలాంటి వారి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా వ్యవహరిస్తున్నారన్నారు. అడిగిన వెంటనే సీఎంఆర్ఎఫ్ మంజూరు చేస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పటికే ఎంతో మందికి ఈ విధంగా సాయం అందిందన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# అనంత ఎమ్మెల్యే దగ్గుపాటిపై విషప్రచారం

**అర్బన్ టీడీపీ నాయకుల ఆగ్రహం**



అనంతపురం, (చైతన్యరథం): అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై కొందరు వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం చేయిస్తున్నారని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయం తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహులు టీడీపీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేకి ఎలాంటి సంబంధం లేని విషయాల్లో ఆయన పేరు వాడుతూ గత కొన్ని రోజులుగా రాజకీయ కుట్రలు చేస్తున్నారన్నారు. గత గురువారం ఓ మహిళ తమ స్థలం వివాదంలో ఎమ్మెల్యేతో పాటు ఆయన బంధువుల పేర్లు చెప్పడం సరైంది కాదన్నారు. ఆమెకు అధికారులు ఎవరూ న్యాయం చేయకపోతే ఎమ్మెల్యే వద్దకు వచ్చి ఉంటే దానిపై కచ్చితంగా స్పందించేవారన్నారు. కానీ ఎవరో సబ్ రిజిస్ట్రార్ చెప్పారని ఎమ్మెల్యే, ఆయన వర్గీయుల పేర్లు ఎలా చెబుతారన్నారు. తన పేరు చెప్పి బెదిరిస్తే తన దృష్టి తీసుకురావాలని ఇప్పటికే ఎమ్మెల్యే దగ్గుపాటి చాలా వేదికలపై చెప్పారని గుర్తు చేశారు. ఆమె వెనుక కొందరు వ్యక్తులు ఉండి.. ఇలాంటి మాటలు మాట్లాడించారన్నారు. పోలీసులు వెంటనే ఆమెను విచారించి..దీని వెనుక ఎవరున్నారో బయటపెట్టాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. టీడీపీ నాయకులు ఈడిగ నాగభూషణం, రూపనగుడి రవి రాయల్, జయరాం నాయక్, కంటాదేవి, సుంకన్న, చందు, తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న ఎన్నికల రాజకీయం

పులివెందుల, (చైతన్యరథ్ఞ): జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా మోట్నుతల పల్లె గ్రామంలో టిడిపి అభ్యర్థి లతా రెడ్డికి మద్దతు తెలుపుతూ వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన సుమారు 20 కుటుంబాలకు బీటెక్ రవి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి గారు, బద్వేల్ టీడీపీ ఇన్చార్జ్ రితీష్ కుమార్ రెడ్డి లింగారెడ్డి, డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, స్థానిక టీడీపీ నేతలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి ప్రచారం చేశారు.



పులివెందుల : జడ్పీటీసీ అభ్యర్థిగా మారెడ్డి లతా ఉపఎన్నికల బరిలో ఉన్న నేపథ్యంలో పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి నియోజకవర్గ అబ్జర్వర్ సామకోటి ఆదినారాయణ తదితరులు

# పులివెందులగడ్డపై పసుపు జెండా రెపరెపలాడాలి

**- జడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో లతారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పిలుపు**

పులివెందుల, (చైతన్యరథం): జెడ్పీటీసీ ఉపఎన్నికల సందర్భంగా కూటమి తరపున పోటీ చేస్తున్న మారెడ్డి లతారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని పులివెందుల ఓటర్లకు మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు పిలుపునిచ్చారు. పులివెందుల మండలంలోని రాయలపురంలో ఎమ్మెల్యే పార్టీ నేతలతో కలిసి లతారెడ్డి తరపున చేపట్టిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రాయలపురం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అక్కడి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, ఎన్నికల కరపత్రాలను పంపిణీ చేశారు. పులివెందుల జెడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డిని గెలిపిస్తే, తమ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారని హామీ ఇచ్చారు. పులివెందుల మండలంలో పసుపు జెండా ఎగరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఉమ్మడి అనంతపురంజిల్లా ఏడీసీసీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# భూమన అనుచరుల కిరాతక చర్యలు

**అనంతపురము జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు ధ్వజం**

అనంతపురం, (చైతన్యరథం): తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి అనుచరుడు అనీల్ రెడ్డి కార్యాలయంలో వైసీపీ రౌడీలు ఒక దళిత యువకుడిని బంధించి, స్పృహ కోల్పోయే వరకు క్రూరంగా కొట్టారని వైసీపీ కిరాతక చర్యలకు ఇది నిదర్శనమని అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ధ్వజమెత్తారు. ఈ దారుణ ఘటనను వీడియో తీసి, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం వారి పైశాచికానందానికి నిదర్శనమన్నారు. తెల్లారి లేస్తే రౌడీయిజం చేసి ప్రెస్ మీట్లు పెట్టి శుద్ధపూస కబుర్లు చెప్పడం ఇదే భూమన నైజమన్నారు. ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గ ఎస్సి నాయకులు న్యాయవాది యాటా వెంకటసుబ్బన్న, కురబ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అడిగినంతనే అనుతులిచ్చే కార్యదక్షుడు చంద్రబాబు

**సింగిల్ విండో పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ్ రెడ్డి**

నల్లమాడ, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు లభిస్తాయని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అందుకు నిదర్శనం సింగిల్ విండో అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న గడ్డం రమణారెడ్డి తోపాటు డైరెక్టర్లు గంగుల్లప్ప, నాగేనాయక్ అని గుర్తు చేశారు. నల్లమాడ మండల కేంద్రంలోని సత్తెమ్మ గుడి నుంచి బస్టాండ్ మీదుగా చైతన్య రథంపై పీఏసీఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, టీడీపీకి బాగా కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు లభిస్తాయని అన్నారు. పార్టీకి పనిచేసిన కార్యకర్తలకే పార్టీ తగిన గుర్తింపు ఇచ్చి ప్రభుత్వ పదవుల్లో పెద్ద పీట వేస్తోందని తెలిపారు. అందుకు ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకవర్గ సభ్యులే నిదర్శనం అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని అభినందించారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగ గుర్తించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన వెంటనే ప్రభుత్వం స్పందించి బాబా వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. స్వతంత్ర సమరయోధుడు వడ్డెర్ల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించారన్నారు. బుక్కపట్నం చెరువు కింద ముంపురైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు ప్రభుత్వం స్పందించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ మైలే శివశంకర్, సర్పంచ్ భారతి, టీడీపీ నాయకులు సామకోటి ఆదినారాయణ, సలాం ఖాన్, బుట్టి నాగభూషణం, మంజునాథ రెడ్డి ,కేశవరెడ్డి, అబ్బాస్ ఖాన్, శివారెడ్డి, రామచంద్ర, రమణ, ప్రసాద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మంజు, చంద్ర, నాగమణి, అరవింద్ కూటమి పార్టీల నాయకులు లాయర్ హరికృష్ణ, సూర్యనారాయణ, రామాంజనేయులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## ట్రంప్ టారిఫ్‌ల గోల వేళ ప్రధాని మోదీకి పుతిన్ ఫోన్ మోత

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. భారత్-రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను చాటుకున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌ను ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు పీఎంవో వెల్లడించింది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన వేళ ప్రధాని మోదీ పుతిన్‌తో సంభాషించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## నిలుపుదల కాదు విలీనం మాత్రమే

### బ్రిటిష్ కాలం నుంచి అమల్లో ఉన్న స్పీడ్ పోస్టుతో రిజస్టర్డ్‌పోస్టు అనుసంధానం



రిజిస్టర్డు పోస్టును తపాలా శాఖ నిలిపివేస్తుందంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంపై కేంద్రం స్పందించింది. 2025 సెప్టెంబర్ 1 నుంచి రిజిస్టర్డ్ పోస్టును నిలిపివేస్తున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని స్పష్టం చేసింది. ఇలాంటి క్లెయిమ్‌లతో కొందరు ప్రజల్ని తప్పుదారి పట్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. రిజిస్టర్డు పోస్ట్ నిలిపివేయట్లేదని ఇది స్పీడ్ పోస్టులో విలీనం అవుతోందని స్పష్టం చేస్తూ పీఐబీ 'ఫ్యాక్ట్‌చెక్ విభాగం 'ఎక్స్' వేదికగా తెలిపింది. గతంలో మాదిరిగానే రిజిస్టర్డు పోస్టును సంబంధిత వ్యక్తులు నేరుగా వచ్చి డెలివరీ చేస్తారని, డెలివరీ రసీదు, రియల్ టైమ్ ట్రాకింగ్ ఉంటుందని పేర్కొంది. రిజిస్టర్డ్ పోస్టు విధానాన్ని స్పీడ్ పోస్టులో విలీనం చేస్తూ ఇటీవల తపాలా శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ విధానం సెప్టెంబరు ఒకటి నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానుంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వినియోగదారులకు అత్యంత వేగవంతమైన, మెరుగైన సేవల్ని అందించడం, ట్రాకింగ్ విధానాన్ని సులభతరం చేయడం, అన్ని సేవలను ఒకే గొడుగు కిందకు తేవాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే అన్ని సర్కిళ్ల పరిధిలోని మెయిల్ ఆపరేషన్ డివిజన్లకు ఇటీవల ఆదేశాలు జారీ చేశారు.

# కేంద్ర క్యాబినెట్‌లో కీలక నిర్ణయాలు

## వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్

ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమయిన కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని కొనసాగించేందుకు ఆమోదం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.12,000కోట్లు కేటాయించింది. సాంకేతిక విద్యా సంస్థల అభివృద్ధికి పథకానికి ఆమోదించిన కేంద్ర క్యాబినెట్ ఇందుకోసం రూ.4,200 కోట్లు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ సిలిండర్‌ను కేంద్రం సబ్సిడీపై అందిస్తోంది. దీన్ని 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొనసాగించేందుకు కేంద్రం నిర్ణయించగా దేశ వ్యాప్తంగా 10.33 కోట్ల లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. సాంకేతిక విద్యాభివృద్ధికి పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం రూ.4,200 కోట్లు కేటాయించింది. 275 సాంకేతిక విద్యా సంస్థల్లో దీనిని అమలు చేయనున్నారు. నైపుణ్యాలు, ఉపాధి అవకాశాల పెంపు ప్రధాన లక్ష్యంగా చేపడుతున్న ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 7.5 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నట్లు అంచనా, వీటితోపాటు అస్సాం, త్రిపుర రాష్ట్రాలకు రూ.4,250 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, తమిళనాడులో మరక్కానం-పుదుచ్చేరి నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.



# హిందీ పాలసీకి తమిళ కౌంటర్

## సొంత విధానం తెచ్చిన స్టాలిన్

కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు మధ్య హిందీ వివాదం కొనసాగుతోన్న వేళ ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ శుక్రవారం తమ ప్రజల కోసం సొంతంగా రాష్ట్ర విద్యా విధానాన్ని (ఎస్ఈపీ)ని ఆవిష్కరించారు. కేంద్రం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానానికి (ఎస్ఈపీ)కి కౌంటర్‌గా ఆయన ఈ నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెడుతున్నారు. చెన్నైలోని అన్నా సెంటినరీ లైబ్రరీ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్టాలిన్ ఈ రాష్ట్ర విద్యా విధానాన్ని ఆవిష్కరించారు. కేంద్రం చెబుతున్న త్రిభాషా సూత్రాన్ని తోసిపుచ్చుతూ ద్విభాషా అజెండాతో దీన్ని రూపొందించారు. ఈ ముసాయిదా పాలసీని రూపొందించేందుకు 2022లో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్



మురుగేశన్ నేతృత్వంలో 14 మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ గతేడాది తమ ప్రతిపాదనలను సీఎంకు అందించింది. దాన్ని పరిశీలించిన స్టాలిన్ సర్కారు తాజాగా నూతన విద్యా విధానాన్ని ఆవిష్కరించింది. మాతృభాషతో పాటు ఆంగ్లం, కృత్రిమ మేధ, సైన్స్ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చేలా ఈ స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించారు. అంతేకాదు.. నీట్ లాంటి ప్రవేశ పరీక్షలను తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కొత్త విద్యా విధానంలో ప్రవేశపరీక్షకు బదులుగా మార్కుల ఆధారంగా ప్రవేశాలు ఇవ్వాలని నిర్ణయించారు. 11. 12వ తరగతుల మార్కుల ఆధారంగా ఆర్ట్స్, సైన్స్ వంటి కోర్సుల్లో యూజీ ప్రవేశాలు కల్పించేలా కొత్త పాలసీలో ప్రతిపాదనలు చేశారు. త్రిభాషా సూత్రాన్ని తప్పనిసరి చేసే జాతీయ విద్యావిధానం అమలు విషయంలో కొంతకాలంగా కేంద్రం, తమిళనాడుల మధ్య వివాదం కొనసాగుతోంది. హిందీ భాషను తమపై బలవంతంగా రుద్దాలని కేంద్రం ప్రయత్నిస్తోందని స్టాలిన్ సర్కారు ఆరోపిస్తోంది. జాతీయ విద్యావిధానాన్ని అమలుచేయడం లేదన్న కారణంతో సమగ్ర శిక్ష పథకం కింద రాష్ట్రానికి అందాల్సిన రూ.2,152 కోట్ల నిధులను కేంద్రం మంజూరు చేయడం లేదని ఆరోపించింది.

# కేంద్ర మంత్రి బహిరంగ సవాల్

## ఇథనాల్ సురక్షితం కాదనే వాదనపై నితిన్ గడ్కరీ స్పంద

ఇంటర్నెట్ డెస్క్: 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ సురక్షితం కాదంటూ గత కొంతకాలంగా సామాజిక మాధ్యమాల్లో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. అవన్నీ అవాస్తవమేనని ఇటీవల కేంద్రం దీనిపై స్పష్టత నిచ్చింది. తాజాగా కేంద్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ దీనిపై స్పందిస్తూ ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. ఇథనాల్ మైలేజీ సమస్య వచ్చిన ఒక్క వాహనాన్ని చూపించాలని అన్నారు. 'బిజినెస్ టుడే' నిర్వహించిన సదస్సులో నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇథనాల్ (Ethanol) సమస్య అంశాన్ని హోస్ట్ ప్రశ్నించగా.. ఆయన దీటుగా బదులిచ్చారు. "పెట్రోల్లో 20 శాతం ఇథనాల్ కలపడం వల్ల వాహనాల మైలేజీ తగ్గుతోందనే వాదనకు ఎలాంటి అర్హత లేదు. కనీసం ఇది చర్చించే అంశం కూడా కాదు. ఈ విషయం నేను చెప్పొచ్చో, లేదో తెలియదు గానీ.. ఇవి పెట్రోలియం కంపెనీలు ఉద్దేశపూర్వకంగా చేస్తున్న ప్రయత్నాలు కావొచ్చని అనుకుంటున్నా. దీనిపై నేను ఓపెన్ ఛాలెంజ్ విసురుతున్నా.. ప్రపంచంలో ఎక్కడైనా ఈ20 పెట్రోల్ వల్ల సమస్య వచ్చిందని చెప్పే ఒక్క వాహనాన్నైనా చూపించండి. ఇథనాల్ను కలపడం వల్ల ఎలాంటి సమస్యా లేదు" అని గడ్కరీ పేర్కొన్నారు. ఇ20 ఇంధనం పాత వాహనాల సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందా..?



డ్రైవింగ్‌ను దెబ్బతీస్తుందా..? అంటూ ఇటీవల నెట్టింట చర్చ మొదలైంది. ఇథనాల్ కలిపిన పెట్రోలును వినియోగించడం వల్ల మైలేజీ సమస్యలు వస్తాయనే వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వశాఖ వివరణాత్మక స్పష్టత ఇచ్చింది. ఇథనాల్ కలిసిన పెట్రోల్‌తో ఎలాంటి ఇంజిన్ సమస్యలు తలెత్తవని వెల్లడించింది. ఇథనాల్ వల్ల కర్బన ఉద్గారాలు తగ్గుతాయని, గ్రామీణ ఆర్థికవ్యవస్థ మెరుగుపడుతుందని వ్యాఖ్యానించింది.



## ఇంటి నుంచి పారిపోయి దంపతులుగా తిరిగొచ్చిన అక్కా చెల్లెళ్లు

తప్పిపోయిన ఓ యువతి గురించి వెతుకుతున్న కుటుంబానికి అనుకోనివిధంగా వింత అనుభవం ఎదురైంది. ఇంటినుంచి వెళ్లిపోయిన ఆ యువతి తన సోదరి వరసైన మరో యువతిని వివాహం చేసుకొని, ఇకపై తాము భార్యాభర్తలుగా జీవించాలనుకుంటున్నామని చెప్పేసరికి పోలీసులు, కుటుంబసభ్యులు కంగుతిన్నారు. అసలేమయ్యిందంటే.. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్ నగర్‌కు చెందిన యువతి ఇటీవల వారి ఇంటినుంచి తప్పిపోయింది. ఆమెను ఎవరైనా విక్రయించి ఉంటారనే అనుమానంతో యువతి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆమె ఆచూకీ గుర్తించిన పోలీసులు భద్రత కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ఇటీవల పోలీస్ స్టేషన్‌కు వచ్చింది. అయితే వరుసకు చెల్లి అయ్యే మరో అమ్మాయితో పెళ్లి దుస్తుల్లో ఆ యువతి పోలీసు స్టేషన్‌కు వచ్చి తాము వివాహం చేసుకున్నామని, ఇకపై భార్యాభర్తలుగా కలిసి జీవించాలని, నిర్ణయించుకొన్నామని పేర్కొనడంతో పోలీసులు, కుటుంబసభ్యులు కంగుతిన్నారు. తాను వరుడిగా మారి తన చెల్లెలిని వివాహం చేసుకున్నట్లు సదరు యువతి పోలీసులకు చెప్పింది. ఏడాదిగా తాము ప్రేమించుకుంటున్నామని కుటుంబసభ్యులు తమ ప్రేమను వ్యతిరేకించడంతో పారిపోయి వివాహం చేసుకున్నామని వారు పోలీసులకు తెలియజేశారు. ఇంటికి తిరిగివెళ్లాలని వారిని ఒప్పించడానికి అధికారులు ప్రయత్నించినప్పటికీ.. ఇరువురూ తమ మనసు మార్చుకోవడానికి నిరాకరించినట్లు తెలుస్తోంది.

# గాజాను ఆక్రమిస్తోన్న ఇజ్రాయెల్

## స్వాధీనానికి సెక్యూరిటీ కేబినెట్ ఆమోదం



గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకొనే ప్రణాళికలకు ఇజ్రాయెల్ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గాజా స్వాధీనం చేసుకోవాలనే ప్రతిపాదనకు సెక్యూరిటీ క్యాబినెట్ ఆమోదం తెలిపిదంటూ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఐడీఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడానికి సిద్ధమవుతున్నాయని వెల్లడించింది. యుద్ధభూమికి వెలుపల ఉన్న ప్రజలకు మానవతా సాయం కూడా అందించనున్నట్లు వివరించింది. ఈ చర్య హమాస్ దగ్గర బందీలుగా ఉన్నవారిని వెనక్కి తీసుకొచ్చే ప్రణాళికలలో భాగమని వివరించింది. ఈ ప్రణాళికకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఈ చర్యకు ముందు నెతన్యాహు విలేకరులతో మాట్లాడుతూ.. గాజాను స్వాధీనం చేసుకోవడం తమ ప్రణాళిక కాదన్నారు. హమాస్‌ను నానాశనం చేసి, బందీలను వెనక్కి తెచ్చుకొని.. ఆ ప్రాంతాన్ని తాత్కాలిక ప్రభుత్వానికి అప్పగించడమే తమ లక్ష్యమన్నారు. ఇజ్రాయెల్–హమాస్ యుద్ధంలో దాదాపు 61 వేలమందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. గాజాలో దాదాపు 75 శాతం భూభాగం ప్రస్తుతం ఐడీఎఫ్ నియంత్రణలో ఉంది. తాజా ప్రణాళిక ప్రకారం.. మిగిలిన భూభాగాన్ని కూడా స్వాధీనం చేసుకోనుంది. అయితే, దీన్ని ఐడీఎఫ్ వ్యతిరేకిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ చర్యతో బందీల ప్రాణాలు ప్రమాదంలో పడతాయనే ఆందోళనను వ్యక్తంచేసింది. హమాస్ మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసేందుకు అనేక సంవత్సరాలు పట్టొచ్చని అంచనా వేస్తోంది. అయితే, ఈ అభ్యంతరాలన్నీ పట్టించుకోకుండా సెక్యూరిటీ క్యాబినెట్ గాజా స్వాధీనానికి పచ్చజెండా ఊపింది.

### ‘ఆ నిర్ణయం ముమ్మాటికీ తప్పే’



గాజా స్వాధీనానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు రూపొందించిన ప్రణాళి కను ఆదేశ సెక్యూరిటీ కేబినెట్ ఆమోదించడాన్ని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తప్పు బట్టారు. ఇజ్రాయెల్ కేబినెట్‌నిర్ణయంపై స్టార్మర్ స్పందిస్తూ.. బెంజమిన్ నిర్ణయం ముమ్మాటికీ తప్పేనన్నారు. జెరూసలెం ప్రభుత్వం దీనిపై పునఃసమీక్షించాలని కోరారు. దీనివల్ల ఘర్షణలు మరింతగా పెరిగి, రక్తపాతానికి దారితీసే ప్రమాదముందన్నారు. ఇజ్రాయెల్ సెక్యూరిటీ క్యాబినెట్ ఆమోదం తెలుపడంతో ఐడీఎఫ్ దళాలు గాజాను స్వాధీనం చేసుకోవడానికి సిద్ధమవుతున్నాయని నెతన్యాహు కార్యాలయం ఓ ప్రకటనలో వెల్లడించింది. యుద్ధభూమికి వెలుపల ఉన్న ప్రజలకు మానవతా సాయం కూడా అందించనున్నట్టు వివరించింది. ఈ ప్రణాళికకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



### ‘అమెరికానుంచి ఆయుధ కొనుగోలు నిలిపివేత కథనాలు అవాస్తవాలు’

అమెరికా నుంచి ఆయుధాలు, విమానాల కొనుగోలు ప్రణాళికను భారత్ తాత్కాలికంగా నిలిపివేసిందంటూ వచ్చిన వార్తలపై రక్షణ శాఖ స్పందించింది. ‘రాయిటర్స్’ కథనాన్ని తోసిపుచ్చింది. ఆ దేశంనుంచి ఆయుధాలు, యుద్ధ విమానాల కొనుగోలును నిలిపివేయాలని భారత్ నిర్ణయించినట్టు ‘రాయిటర్స్’ వెలువరించిన కథనం పూర్తిగా అవాస్తవమని పేర్కొంది. అమెరికా సుంకాల విధింపు నేపథ్యంలో ఆ దేశంనుంచి ఆయుధాలు, యుద్ధ విమానాలు కొనుగోళ్లను నిలిపివేయాలని నిర్ణయించినట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ వార్తా సంస్థ ఓ కథనం వెలువరించింది. ఆయుధాల కొనుగోళ్లకు సంబంధించి త్వరలో అమెరికా వెళ్లేందుకు సిద్ధమైన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా తన పర్యటన రద్దు చేసుకున్నట్టు పేర్కొంది. అయితే, అలాంటిదేమీ లేదని రక్షణ శాఖ స్పష్టంచేసింది.

### ఎస్సీవో సదస్సుకు మోదీ

#### షెడ్యూల్ ఖరారైనట్టు కథనాలు

#### స్వాగతించిన చైనా



తియాంజిన్ వేదికగా ఆగస్టు చివరలో జరగనున్న షాంఘై సహకార సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారైనట్టు తెలుస్తోంది. ఈ సమాచారంపై స్పందించిన బీజింగ్... ప్రధాని మోదీ పర్యటనను స్వాగతించింది. ఈ శిఖరాగ్ర సమావేశం సభ్యదేశాల మధ్య సంఘీభావం, స్నేహం, ఫలవంతమైన ఫలితాలకు వేదిక కానుందన్న ఆశాభావం వ్యక్తం చేసింది ద్వైపాక్షిక వార్షిక సదస్సులో భాగంగా ప్రధాని మోదీ ఆగస్టు 30న జపాన్‌లో పర్యటించనున్నారు. అనంతరం ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు చైనా వెళ్లనున్నారు. ఇదే విషయంపై చైనా విదేశాంగ అధికార ప్రతినిధి గువా జియాకున్ స్పందిస్తూ.. ఎస్సీవో సభ్యదేశాలు సహా 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల అధిపతులు హాజరుకానున్నారని చెప్పారు. అయితే, ప్రధాని జపాన్, చైనా పర్యటనలకు సంబంధించి అధికారికంగా ఇప్పటివరకు ఎటువంటి ప్రకటనా వెలువడలేదు. ప్రధాని మోదీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ 2019లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్–చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరణకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ అయ్యారు.




### ‘ట్రంప్‌ను ఎలా డీల్ చేయాలో మోదీకి పర్సనల్‌గా చెబుతా’


అమెరికా దిగుమతి చేసుకునే భారత ఉత్పత్తులపై డొనాల్డ్ ట్రంప్ భారీస్థాయిలో సుంకాలు విధించిన తరుణంలో.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడితో ఎలా డీల్ చేయాలో ప్రధాని మోదీకి కొన్ని సలహాలిస్తానన్నారు. “ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్.. ఇద్దరూ ప్రియమిత్రులే. ట్రంప్ వ్యవహరించే విషయంలో మోదీకి కొన్ని సలహాలిస్తా. అయితే ఆ విషయాన్ని వ్యక్తిగతంగా మాత్రమే చెబుతా”నని నెతన్యాహు అన్నారు. భారత్‌కు చెందిన జర్నలిస్టుల బృందంతో ఇటీవల మాట్లాడిన ఆయన, త్వరలోనే భారత్‌లో పర్యటించాలన్న ఆసక్తిని వ్యక్తపరిచారు. అమెరికా –భారత్ సంబంధాలు దృఢంగా ఉన్నాయని పేర్కొన్న నెతన్యాహు.. సుంకాల సమస్యను పరిష్కరించుకోవాలని ఇరుదేశాలకు విజ్ఞప్తి చేశారు. ఆయా దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఆ రెండు దేశాలు తమకు మిత్రదేశాలు అయినందున ఆ పరిష్కారం ఇజ్రాయెల్‌కు కూడా మేలు చేస్తుందన్నారు. ఉగ్రవాదం విషయంలోనూ భారత్‌తో కలిసి పనిచేస్తామని, నిఘా సమాచారాన్ని పంచుకుంటామన్నారు. ఇజ్రాయెల్‌లోని భారత రాయబారి జేపీ సింగ్‌తోనూ గురువారం సమావేశమైన నెతన్యాహు.. ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించినట్టు సమాచారం.

# స్టూడెంట్స్ డేటా తప్పనిసరి

## ట్రంప్ కార్యవర్గం ఆదేశాలు

అమెరికా వర్సిటీలు, విద్యాసంస్థలను శ్వేత జాతీయులకు అనుకూలంగా మార్చేందుకు ట్రంప్ సర్కారు మరో చర్య తీసుకొంది. తమ విద్యార్థుల జాతి, లింగ, టెస్ట్ స్కోర్, గ్రేడింగ్ పాయింట్ల సగటు వివరాలను ఇకనుంచి అక్కడి విద్యాశాఖకు ఇవ్వాల్సిందేనని ప్రభుత్వం పేర్కొంది. ఈమేరకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. కాలేజీలు మైనార్టీ విద్యార్థులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయేమో గమనించేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నారు. కాలేజీ అడ్మిషన్ల సమయంలో జాతిని పరిగణనలోకి తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ 2023లో అక్కడి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును విద్యాసంస్థలు బైపాస్ చేస్తున్నాయనే ఆరోపణలున్నాయి. ఆ తీర్పును అమలు చేయాలంటూ ఎప్పటినుంచో చేస్తున్న అమెరికాలోని సంప్రదాయవాదుల డిమాండుకు అనుకూలంగా ఈ నిర్ణయం తీసుకొన్నారు. విద్యాసంస్థల్లో వామపక్ష భావజాల నియంత్రణకు తీసుకొంటున్న చర్యల్లో దీనిని భాగంగా చూస్తున్నారు.

జాతి ఆధారంగా అడ్మిషన్లు ఇచ్చే చాలా విశ్వవిద్యాలయాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపిస్తుందని అక్కడి న్యాయనిపుణులు చెబుతున్నారు. దీనిపై యేల్ లా స్కూల్ ప్రొఫెసర్ జస్టిన్ డ్రైవర్ మాట్లాడుతూ ట్రంప్ కార్యవర్గం విద్యావస్థపై చేస్తున్న దాడిలో ఇది మరో వినాశకర పరిణామమని అభివర్ణించారు. అమెరికా విద్యాసంస్థల్లో బ్లాక్, బ్రౌన్ వర్ణ విద్యార్థులు చేరకుండా అణచివేసేందుకు తీసుకొంటున్న చర్యగా పేర్కొన్నారు. ఆ విద్యార్థులను చేర్చుకోకుండా యూనివర్సిటీలను బెదిరించడానికి దీనిని ట్రంప్ కార్యవర్గం వాడుకొంటుందన్నారు. ఇప్పటికే అమెరికా కాలేజీలు, వర్సిటీలపై ట్రంప్ తీసుకొన్న చర్యలను కోర్టుల్లో సవాల్ చేశారు. హార్వర్డు వర్సిటీ కేసులో ఇదే జరిగింది. తాజాగా గురువారం జారీ చేసిన మార్గదర్శకాలతో అక్కడి విద్యాశాఖకు స్కూల్స్, ఇతర విద్యాసంస్థలపై బలమైన నియంత్రణలను కట్టబెట్టినట్లయింది. ఇప్పటికే ఉన్నతవిద్య కోసం అక్కడి ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ తీసుకొన్న అంతర్జాతీయ విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సరికొత్త నిబంధనల కారణంగా వారికి వీసాల జారీలో తీవ్ర జాప్యం చోటుచేసుకొంది. దీంతో ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమైనా తాము తరగతులకు వెళ్లలేకపోతుండటంపై పలువురు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.



# ఆసియా కప్‌లో భారత్ ఆడుతుంది




యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వేదికగా వచ్చే నెల 9 నుంచి జరిగే ఆసియా కప్ క్రికెట్‌లో టీమిండియా ఆడటం ఖాయమని ఎమిరేట్స్ క్రికెట్ అసోసియేషన్ సీవోవో సుభాన్ అహ్మద్ అంటున్నాడు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో ఆడాల్సి ఉన్నందున.. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ఉన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఈ టోర్నమెంట్‌ను భారత్ బహిష్కరిస్తుందని మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇటీవలే ప్రపంచ చాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్ 2025) టోర్నీలో పాక్‌తో ఆడేదే లేదంటూ ఆ టోర్నీని టీమ్ ఇండియా బహిష్కరించింది. దీంతో భారత క్రికెట్ అభిమానుల్లో హర్షం వ్యక్తమైంది. ఆసియా కప్ విషయంలో కూడా అలాంటి నిర్ణయమే తీసుకుంటుందనే వార్తలు వస్తున్నాయి. అయితే అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్‌తో ఆడేందుకు ఎలాంటి అభ్యంతరం చెప్పబోమని కేంద్ర ప్రభుత్వం గతంలోనే వెల్లడించింది. ఈ క్రమంలో ఆసియా కప్‌లో దాయాదుల పోరుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకపోవచ్చని ఎమిరేట్స్ క్రికెట్ అసోసియేషన్ సీవోవో సుభాన్ అహ్మద్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. భారత్ – పాక్ మ్యాచ్‌కు ఎలాంటి అంతరాయం ఉండదని భావిస్తున్నా. వరల్డ్ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ ఆసియా కప్‌కు దీనితో పోలికే లేదు. అది ప్రైవేటు లీగ్. ఆసియా కప్ విషయానికి వస్తే అంతర్జాతీయ జట్లు తలపడే టోర్నీ. డబ్ల్యూసీఎల్లో పాక్ తో ఆడకూడదని భారత నిర్ణయం తీసుకుంది. కానీ, ఇక్కడ అలా జరగదని భావిస్తున్నానని సుభాన్ తెలిపారు.

యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు టీ 20 ఫార్మాట్‌లో ఆసియా కప్ జరగనుంది. భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో తలపడుతున్నాయి. లీగ్ దశలోనే కాకుండా.. సూపర్ 4 దశలోనూ మరోసారి దాయాదుల పోరు జరిగే అవకాశం ఉంది. ఈ టోర్నీ కోసం టీమ్ ఇండియా ఇంకా జట్టును ప్రకటించలేదు. ఇటీవలే శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని భారత్ జట్టు ఇంగ్లాండ్ తో టెస్టు సిరీస్‌ను 2–2తో సమం చేసుకున్న విషయం తెలిసిందే. భారత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ సారథ్యం వహిస్తున్నాడు. గంభీర్ మార్గదర్శకంలో ఇప్పటికే టీ20 ప్రపంచ కప్‌ను ఇండియా నెగ్గింది. ఆ జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా ఉన్నాడు. ఇప్పుడు రోహిత్ తోపాటు విరాట్, రవీంద్ర జడేజా టీ 20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికేశారు. ముగ్గురు స్టార్లు లేకుండా బరిలోకి దిగబోయే మొదటి టోర్నీ ఆసియా కప్ కానుండటం గమనార్హం.

# నన్నూ రిలీజ్ చేయండి

**– సీఎస్కేకు అశ్విన్ రిక్వెస్ట్**

ఐపీఎల్ 2026 సీజన్‌కు ఇంకా చాలా రోజుల సమయం ఉన్నప్పటికీ ఆటగాళ్ల ట్రేడింగ్‌పై అప్పుడే చర్చ మొదలైంది. దానికి కారణం రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్ జట్టును వీడేందుకు సిద్ధం కావడమే. తనను రిలీజ్ చేయాలని ఇప్పటికే ఆర్ఆర్ ఫ్రాంచైజీకి సంజు రిక్వెస్ట్‌చేశాడు. ఈ క్రమం లో మరొకవిషయం బయటకొచ్చింది. గత మెగా వేలంలో రూ.9.75 కోట్లు దక్కించుకుని సొంత జట్టుకు వచ్చిన రవిచంద్రన్ అశ్విన్ కూడా కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తనను రిలీజ్ చేయాలని చైన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీకి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. దీనిపై అశ్విన్ లేదా ఫ్రాంచైజీ నుంచి అధికారికంగా ప్రకటన రాలేదు. 2008 నుంచి 2015 వరకు సీఎస్కేకు ఆడిన అశ్విన్..మళ్లీ పదేళ్ల తర్వాత గత సీజన్లోనే జట్టుతోపాటు కలిశాడు. 2022నుంచి 2024వరకు రాజస్థాన్ రాయల్స్ కు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పుడు మళ్లీ ఆ జట్టులోకి వెళ్లే అవకాశాలు మెండుగా ఉన్నాయనేది క్రికెట్ విశ్లేషకుల అంచనా.

## సంజు కోసం అశ్విన్‌ను రిలీజ్ చేస్తుంది

సంజు శాంసన్‌కు తీసుకునేందుకు కేకేఆర్ సిద్ధంగా ఉంది.. అయితే, సీఎస్కే కూడా రేసులో ఉందని మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా అన్నాడు. అతడి కోసం ఇరు జట్లూ పోటీపడతాయి. కేకేఆర్‌కు భారత వికెట్ కీపర్ లేదు. అరుకోసమైనా తీసుకునేందుకు ప్రయత్నిస్తుంది. కెప్టెన్‌గా అజింక్య రహానే బాధ్యతలను బాగానే నిర్వర్తించాడు. నాణ్యమైన క్రికెట్ ఆడాడు. అదే సమయంలో చెన్నైకి మాత్రం సారథి అవసరం చాలా ఉంది. అందుకే, సీఎస్కే అశ్విన్‌ను రిలీజ్ చేసి సంజు శాంసన్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది.

ధోనీ స్థానంలో రావాలంటే అది తప్పకుండా పెద్ద స్టారే అయి ఉండాలి. ఇంతకుముందు జడేజాను వదిలేస్తారని చాలామంది అన్నారు. కానీ జడ్డూను సీఎస్కే వదులుకోదు. సంజు కోసం మూడో టీమ్ కూడా పోటీపడొచ్చు. అది ముంబయి ఇండియన్స్, దాని పరిస్థితి కోల్‌కతా లాంటిదేనని ఆకాశ్ చోప్రా వెల్లడించాడు.



## ప్రాక్టీస్ మొదలెట్టిన కింగ్

టీమిండియా దిగ్గజ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఇప్పటికే టీ20, టెస్ట్ ఫార్మాట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. వన్డేల్లో పునరాగమనం కోసం అతడు తాజాగా ప్రాక్టీస్ ప్రారంభించాడు. దీనికి సంబంధించిన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ సహాయక కోచ్ నయీమ్ అమిన్‌తో కలిసి లండన్ లోని ఓ ఇండోర్ స్టేడియంలో కోహ్లీ ప్రాక్టీస్ ప్రారంభించాడు. సోదరా.. నాకు సాయపడుతున్నందుకు నీకు కృతజ్ఞతలు. నిన్ను చూడటం ఎప్పుడూ ఆనందంగా ఉంటుందని ఇన్‌స్టాలో విరాట్ పోస్ట్ చేశాడు. తాను షేర్ చేసిన ఫొటోలో కోహ్లీ ఫిట్‌గా ఉన్నాడు. అయితే ఇందులో అతడు కాస్త తెల్లగడ్డంతో కనిపించాడు. ఈ ఏడాది అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో టీమిండియాకు వన్డే సిరీస్ జరగనుంది. ఈ నేపథ్యంలో కోహ్లీ ప్రాక్టీస్ ప్రారంభించాడు. నిజానికి టీమిండియా ఆగస్టులో బంగ్లాదేశ్‌లో పర్యటించాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల అది వాయిదా పడింది.

కోహ్లీ చివరిసారిగా గత జూన్‌లో క్రికెట్ మైదానంలో కనిపించాడు. ఐపీఎల్లో భాగంగా అహ్మదాబాద్‌లో పంజాబ్ కింగ్స్ –రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కోహ్లీ ఆడాడు. ఆ పోరులో బెంగళూరు విజేతగా నిలిచి, ఐపీఎల్ టైటిల్‌ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. కోహ్లీ.. ఇదివరకే టెస్ట్ క్రికెటుకు వీడ్కోలు పలకడంతో ఇటీవల జరిగిన ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లలేదు. ఇప్పటి వరకు 302 వన్డే మ్యాచ్‌లు ఆడిన విరాట్ కోహ్లీ 14,181 పరుగులు చేశాడు. ఇందులో 51 సెంచరీలున్నాయి. అతడు 2027 వన్డే వరల్డ్ కప్ వరకు టీమ్ ఇండియాకు ప్రాతినిధ్యం వహించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# అభిమన్యుకి గంభీర్ హామీ



యువబ్యాటర్ అభిమన్యు ఈశ్వరన్‌కు భారత ప్రధాన కోచ్ గౌతం గంభీర్ నుంచి స్పష్టమైన హామీ లభించిందని అతడి తండ్రి రంగనాథన్ హర్షం వ్యక్తం చేశాడు. ఇటీవల ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ కోసం అభిమన్యు ఈశ్వరన్‌ను మేనేజ్ మెంట్ ఎంపిక చేసింది. దేశవాళీలో అదరగొట్టిన అతడిని బ్యాకప్ ప్లేయర్ గా తీసుకుంది. కానీ, ఒక్క మ్యాచ్‌లోనూ ఆడించకుండా బెంచ్‌కే పరిమితం చేసింది. కరుణ్ నాయర్ విఫలమవుతున్నా అవకాశాలు ఇచ్చిన మేనేజ్‌మెంట్ తన కుమారుడి విషయంలో మాత్రం భిన్నంగా స్పందించిందని ఇటీవల అభిమన్యు తండ్రి రంగనాథన్ ఈశ్వరన్ ఆరోపించారు. తాజాగా మరోసారి అభిమన్యు అంతర్జాతీయ అరంగేట్రంపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నుంచి స్పష్టమైన హామీ లభించిందని వెల్లడించారు. నా కుమారుడితో గంభీర్ మాట్లాడాడు. సరైన దారిలో ఉన్నావని, తప్పకుండా ఆడే అవకాశం వస్తుందని.. ప్రయాణం సుదీర్ఘంగా ఉంటుందని భరోసా ఇచ్చాడు. కేవలం ఒకటి లేదా రెండు మ్యాచులకే బయటకు పంపించే వ్యక్తిని కాదని మా అబ్బాయికి గంభీర్ చెప్పాడు. గంభీర్ చెప్పిన విషయాలను మా అబ్బాయి నాతో పంచుకున్నాడు. భవిష్యత్తులో టీమ్ ఇండియాకు మరింత కాలం ఆడేలా కోచింగ్ బృందం అండగా నిలుస్తుందని ఆ మాటలను బట్టి అర్థమైంది. గత నాలుగేళ్లుగా నా కుమారుడు అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడని రంగనాథన్ వెల్లడించారు.

### అక్కడ ఆడించాల్సింది..

పచ్చిక ఎక్కువ ఉన్న పిచ్‌లపై అభిమన్యు బాగా ఆడతాడు. ఇంగ్లాండ్ లో అభిమన్యుకు అవకాశం ఇస్తే బాగుండేది. సాయి సుదర్శన్ వన్‌డౌన్‌లో వచ్చి 0, 31, 0, 61 పరుగులు చేశాడు. అదే అభిమన్యును ఆడించి ఉంటే. పరిస్థితి భిన్నంగా ఉండేది. ఎందుకంటే 30 శాతం మ్యాచులు గ్రీన్ ట్రాక్ ఈడెన్ గార్డెన్స్‌లో ఆడిన అనుభవం అభిమన్యుకు ఉంది. ఇక కరుణ్ నాయర్ కూడా ఎప్పుడూ వన్‌డౌన్‌లో ఆడలేదు. కానీ, అతడికీ ఈసారి అవకాశాలు ఇచ్చారు. విదర్భకోసం రెండో లేదా మూడో డౌన్‌లో అతడు బ్యాటింగ్‌కు వచ్చేవాడు. అలాంటి ప్లేయర్ కు అవకాశాలు ఇచ్చిన మేనేజ్మెంట్.. టాప్ ఆర్డర్ బ్యాటర్ అయిన నా కుమారుడిని మాత్రం పక్కన పెట్టారు" అని రంగనాథన్ ఆవేదన వ్యక్తం చేశాడు. అభిమన్యుకు 2022లోనే టీమ్ ఇండియా జట్టులోకి అవకాశం వచ్చింది. అప్పట్నుంచి జట్టులోకి వస్తున్నా తుది జట్టులో మాత్రం చోటు దక్కలేదు.

# పేస్ దళంలో యువకత్తులకు సాన పెట్టాల్సిందే..!

వర్క్ లోడ్.. పనిభారం. పేస్ బౌలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య. దీనికోసమే ఇటీవలి ఇంగ్లాండ్ పర్యటనలో టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు రెండు టెస్టుల్లో విశ్రాంతి ఇచ్చి,,మూడు టెస్టుల్లో మాత్రమే ఆడించారు. అదే సమయంలో మరో పేసర్ సిరాజ్ మాత్రం వరుసగా ఐదు టెస్టులూ ఆడి అంచనాలకు మించి రాణించాడు. అసలు పేస్ బౌలర్లంటేనే గాయాల బెడద ఎక్కువ. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ వచ్చాక ఇప్పుడు క్రికెట్‌లో సుదీర్ఘ ఫార్మాట్ కూడా ఆసక్తికరంగా మారింది. ప్రతి జట్టూ విజయం కోసం చివరివరకూ పోరాడుతున్నాయి. ఇలాంటప్పుడు టీమిండియా పేస్ బౌలింగ్ భారం కేవలం బుమ్రా, సిరాజ్ పైనే మోపకుండా ఉండాలంటే టీమ్ ఇండియా ఒరలో 'యువకత్తులు' ఉండాల్సిందే.

ఆ రేసులో అందరి కంటే ముందుగా ఆకాశ్ దీప్ పేరు వినపడుతుంది. మొదట్లో పెద్దగా ఆకట్టుకోని ఆకాశ్.. ఇటీవల ముగిసిన ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో మాత్రం అదరగొట్టాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో ఏకంగా 10 వికెట్ల ప్రదర్శన చేశాడు. నిలకడగా బంతులేయడం అతడి బలం.

### దేశవాళీలో ముకేశ్ సూపర్

ఆకాశ్ దీప్ కంటే ముందే ముకేశ్ కుమార్ జాతీయజట్టులోకి వచ్చాడు. కానీ, ఆకాశ్‌కు వచ్చినన్ని అవకాశాలు ముకేశ్‌కు రాలేదు. ఇప్పటివరకు కేవలం మూడు టెస్టులే ఆడిన ముకేశ్ ఏడు వికెట్లు తీశాడు. వన్డేల్లోనూ 6 మ్యాచుల్లో 5 వికెట్లు పడగొట్టాడు. జాతీయజట్టుకు అడపాదడపా ఆడుతున్న ముకేశ్.. దేశవాళీలో మాత్రం 200కి పైగా వికెట్లు తీసిన అనుభవం ఉంది.

### అదే ప్రసిద్ధ కృష్ణ సమస్య

ఇద్దరు స్టార్ పేసర్లు జట్టులో ఉన్నప్పుడు అవకాశం వస్తే.. ఆ సమయంలో పెద్దగా ఒత్తిడి కూడా ఉండదు. కానీ, ప్రసిద్ధ కృష్ణ మాత్రం ప్రత్యర్థి బ్యాటర్లకు టార్గెట్ అవుతున్నాడు. ఇంగ్లాండ్ తో మూడు టెస్టులు ఆడిన ప్రసిద్ధ 14 వికెట్లు తీయడం గమనార్హం. కానీ, భారీగా పరుగులు ఇవ్వడమే అతడి అతిపెద్ద సమస్య. ఈ సిరీస్‌లో 105 ఓవర్లు వేసిన అతడు 519 పరుగులు ఇచ్చాడు. ఈ విషయంలో ప్రసిద్ధ మెరుగుపడితే మాత్రం మంచి భవిష్యత్తు ఉంటుందనేది క్రీడా పండితుల అంచనా.

### అర్షదీప్ అరంగేట్రం ఎప్పుడో?

భారత జట్టుకు లెఫ్టార్మ్ పేసర్లు చాలా తక్కువగా దొరుకుతారు. జహీర్, నెహ్రా, ఇర్ఫాన్ పఠాన్, ఆర్పీ సింగ్ మాత్రమే ఈ తరం క్రికెట్ అభిమానులకు తెలిసి ఉంటుంది. టెస్టుల్లో ప్రస్తుతం ఉన్న టీమిండియా జట్టులో ఒక్క లెఫ్టార్మ్ పేసర్ కూడా లేకపోవటం గమనార్హం. తాజాగా ఇంగ్లాండ్ సిరీసుకు అర్షదీప్ సింగ్‌ను తీసుకెళ్లినా.. అరంగేట్రం మాత్రం చేయించలేదు. పరిమిత ఓవర్ల క్రికెట్లో మాత్రం అర్ష్ దీప్ తోపాటు ఖలీల్ అహ్మద్, జయదేవ్ ఉనద్కత్, యశ్ దయాళ్ వంటి బౌలర్లు ఉన్నా.. జయదేవ్ మినహా మరెవరూ టెస్టుల మొహం కూడా చూడలేదు. భువీ, షమీ కంటే ముందే టెస్ట్‌ల్లోకి వచ్చిన జయదేవ్ (2010లో) ఆడిన టెస్టులు కేవలం 4 మాత్రమే కావడం గమనార్హం.

ఐపీఎల్లో అదరగొట్టిన హర్షిత్ రాణా, దేశవాళీలో ఒకే మ్యాచ్లో పది వికెట్లు తీసి సత్తా చాటిన అన్షుల్ కాంబోజ్ కూడా భారత పేస్‌లో యువ కెరటాలే. హర్షిత్ గతేడాది ఆస్ట్రేలియాపై అరంగేట్రం చేయగా.. పెర్త్‌లో నాణ్యమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. మరోవైపు అన్షుల్ కాంబోజ్ ఇంగ్లాండ్ సిరీస్‌లో ఒక టెస్టు ఆడినా.. పెద్దగా ప్రభావం చూపించలేదు. అయితే, అతడికి అవకాశాలు ఇస్తూ పోతేనే మెరుగు అవుతాడు. అయితే, దేశవాళీలో రాణించి తమ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న ఉమ్రాన్ మాలిక్, ఖలీల్ అహ్మద్, కుల్దీప్ సేన్, మోసిన్ ఖాన్, అవేశ్ ఖాన్, శివమ్ మావికి టెస్టు అనుభవం లేదు. వీరందిరినీ సానపడితే మంచి పేస్ బౌలర్లుగా తయారవుతారనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

బ్లో అప్

అనన్య నాగళ్ల



# థ్రిల్లర్ కంటెంట్‌తో జటాధర!



కొంత గ్యాప్ తరువాత హీరో సుధీర్‌బాబు నుంచి వస్తున్న థ్రిల్లర్ ప్రాజెక్టు -జటాధర. పాన్ ఇండియా మూవీతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ చిత్రానికి దర్శకుడు వెంకట్ కల్యాణ్. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడివున్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ కంటెంట్‌తో సినిమా రూపుదిద్దుకుంటుంది. విజువల్ ఎఫెక్ట్స్‌కు ప్రాధాన్యత ఉన్న చిత్రమని చిత్రబృందం చెబుతోంది. సోనాక్షి సిన్హా కథానాయిక. తాజాగా సినిమా టీజర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. ఇందులో సోనాక్షి పవర్ఫుల్ లుక్‌లో కనిపించారు. దురాశకు, త్యాగానికి మధ్య జరిగే పోరాటాన్ని చూసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని చిత్రబృందం పేర్కొంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



# బ్యాడ్ బాయ్‌గా నాగశౌర్య?

కొంచెం విరామం తర్వాత.. కొత్త దర్శకుడి ఆలోచనలతో రంగంలోకి దిగుతున్నాడు నాగశౌర్య. ఆయన కథానాయకుడిగా రానున్న సినిమా 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. ఈ ప్రాజెక్టుకు దర్శకుడు రామ్ దేశినా (రమేశ్). విధి కథానాయిక. తాజాగా సినిమాలోని ఫస్ట్ సింగిల్‌ను శుక్రవారం రిలీజ్ చేశారు. కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించిన పాటను కారుణ్య, హరిప్రియ ఆలపించారు. 'నా మామ పిల్లనిస్తానన్నాడే..' అంటూ సాగే హుషారైన సింగిల్ ఆకట్టుకుంది.


# లారెన్స్.. బుల్లెట్టు బండి

రాఘవ లారెన్స్ ప్రధాన పాత్రలో రానున్న ప్రాజెక్టు 'బుల్లెట్టు బండి'. ఇన్నాసి పాండియన్ దర్శకుడు. తాజాగా సినిమా టీజర్‌ను టీమ్ విడుదల చేసింది.

యాక్షన్ అడ్వెంచర్ మూవీగా రూపొందినట్టు టీజర్‌ను బట్టి తెలుస్తోంది. 'జీవితంలో కొన్ని చిక్కుముడులకు సమాధానం ఎప్పటికీ దొరకదు' అంటూ లారెన్స్ చెప్పిన డైలాగు ఆకట్టుకుంది. త్వరలోనే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని చిత్రబృందం చెబుతోంది.



# కొత్త పాత్రలైతేనే...



ఎలాంటి పాత్రలోనైనా ఒదిగిపోయి ప్రేక్షకులను అలరిస్తారు ఆశిష్ విద్యార్థి. ఇటీవలి కాలంలో సినిమాలు తగ్గించడానికి కారణం.. చేసేసిన తరహా పాత్రలే వస్తున్నాయన్నారు. తన యూట్యూబ్ ఛానల్లో ఆశిష్ ఓ వీడియోను విడుదల చేస్తూ.. "కొన్ని విషయాలు స్పష్టంగా చెప్పాలనుకుంటున్నా. గతంలో చేసినన్ని సినిమాలు చేయడం లేదనేది వాస్తవం. ఎందుకు? అని చాలామంది అడుగుతున్నారు. నా కెరీర్లో ఎన్నో అద్భుతమైన పాత్రలు చేసి మంచి నటుడు అనిపించుకున్నా. కానీ, ఇప్పుడూ అదే తరహా పాత్రలు వస్తున్నాయి. ఇప్పటివరకూ చేయని పాత్రలు వస్తేనే సినిమాల్లో నటించాలని అనుకున్నా. నటనకు ప్రాధాన్యముండి కొత్త పాత్రలు అయితేనే అంగీకరిస్తున్నా. నేను దర్శక నిర్మాతలతో నిరంతరం చర్చిస్తున్నా. ఇప్పటివరకూ చేయని పాత్రలు కావాలని కోరుతున్నా. నా 30 ఏళ్ల కెరీర్లో 11 భాషల్లో 300 సినిమాలకు పైగా చేశాను. కానీ, ఇప్పుడు ఎప్పటికీ గుర్తుండిపోయేవి మాత్రమే చేయాలనే మంచి పాత్రల కోసం చూస్తున్నా' అన్నారు ఆశిష్ విద్యార్థి.

# డబ్బింగ్ చెప్పేసిన అఖండ

కథానాయకుడు నందమూరి బాలకృష్ణ.. దర్శకుడు బోయపాటి శ్రీను కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'అఖండ 2: తాండవం'. సంయుక్త కథానాయిక. సినిమా అప్‌డేట్స్ కోసం బాలయ్య అభిమానులతోపాటు సినీప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా టీమ్ ఓ శుభవార్త చెప్పింది. ప్రాజెక్టు డబ్బింగ్ పూర్తైందని, బాలకృష్ణ తన పాత్రకు డబ్బింగ్ పూర్తిచేశారంటూ ఆయన ఫొటోను టీమ్ పంచుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ శరవేగంగా జరుగుతోందని, సీజీ, రీ రికార్డింగ్ ఏకకాలంలో జరుగుతున్నట్టు వెల్లడించింది. తమన్ స్వరాలు అందిస్తోన్న సినిమా సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్టు చిత్రబృందం మరోసారి స్పష్టం చేసింది. బాలకృష్ణ- దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌కు టాలీవుడ్‌లో ప్రత్యేక క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. ఈ కాంబోలో దైవిక అంశాలతో రూపొందిన యాక్షన్ డ్రామా మూవీ 'అఖండ' 2021లో మంచి విజయం సాధించింది. దానికి సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న కథే 'అఖండ 2: తాండవం'. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెండ్ క్రియేట్ చేయడం తెలిసిందే.





# హడల్ పుట్టిస్తున్న జడల్

'దసరా' సక్సెస్ తర్వాత హీరో నాని- దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు చేస్తోన్న ప్రాజెక్టే 'ది ప్యారడైజ్'. తాజాగా సినిమాలో నాని పేరును ప్రకటిస్తూ ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో నాని డిఫరెంట్ లుక్‌లో కనిపించి ఫ్యాన్స్‌ను ఆకట్టుకున్నారు. ఇందులో ఆయన 'జడల్' పాత్రలో కనిపించనున్నట్టు వెల్లడించారు. 'ఇది ఒక అల్లికగా ప్రారంభమై.. విప్లవంగా ముగిసింది' అని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి 26న సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీతోపాటు... మొత్తం 8 భాషల్లో సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. గతంలో దర్శకుడు ఈ సినిమాలో నాని లుక్‌గురించి స్పష్టతనిచ్చిన విషయం తెలిసిందే. "నాని జడల వెనక నా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ భావోద్వేగం దాగి ఉంది. నా చిన్నతనంలో మా అమ్మ నాకు అలానే జడలు వేసేది. ఐదోతరగతి వరకు జుట్టు అల్లి స్కూలుకు పంపేది. ఈ లుక్ సినిమా కథకు ఎలా కనెక్ట్ అవుతుందని మాత్రం ఇప్పుడే చెప్పను" అని అన్నారు. తిరుగుబాటు, నాయకత్వంతోపాటు తల్లీకొడుకుల అనుబంధం కథకు కీలకంగా నిలవనున్నట్టు ఇప్పటి వరకూ విడుదలైన ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతుంది.



## ప్రపంచం చాలా పెద్దది..
# అందరం ఎదుగుదాం..

సోషల్ మీడియాలో తరచూగా ట్రోలింగుకు గురయ్యే హీరోయిన్లలో రష్మిక పేరు పైనే ఉంటుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. తన భావోద్వేగాలను బహిరంగంగా వ్యక్తపరచడానికి వెనకాడుతున్న విషయాన్నీ స్పష్టం చేశారు. 'నేను చాలా ఎమోషనల్, రియల్ పర్సన్. అదే సమయంలో నా భావోద్వేగాలు జనాలముందు ప్రదర్శించడానికి ఇష్టపడను. ఎందుకంటే చాలా మంది నా దయాగుణాన్ని.. అసత్యం అనుకుంటారు. దాన్ని నా బలహీనత అని భ్రమపడుతుంటారు. అలాగే నేను ఇదంతా కెమెరాల కోసం చేస్తున్నా అనుకుంటారు. మనం ఎంత నిజాయతీగా ఉంటే.. అంత వ్యతిరేకత మనపై వస్తుంది' అన్నారు రష్మిక. "దయాగుణం ఒక పర్సనల్ ఛాయిస్. ఏ ప్రయోజనమూ ఉండదని తెలుసు. అయినా నిత్యం దయతోనే ఉంటా. అలాగే నా చుట్టూ ఉండే నెగెటివిటీతో ప్రభావితం కాకుండా జాగ్రత్తపడుతుంటా" అన్నారు. "మనలో దయాగుణం లేనప్పుడు, ఎదుటివారి నుంచి ఆశించొద్దు, అనొద్దు. ప్రజల్ని ఊపిరి పీల్చుకోనిద్దాం. మీరు ఎదగడం కోసం జనాల గొంతెండుకు నొక్కడం. అందరినీ ఎదగ నివ్వండి. ప్రపంచం చాలా పెద్దది. ఇక్కడ మనందరికీ స్థలముంది" అన్నారు రష్మిక.